27-3Pg1exHMNWJQE.qxd:27-3Pg1exHMNWJQE.qxd 27/03/26 12:07 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం
: fb.com/vaartha Digital
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 55 పేజీలు: 08+4 వెల: 6.50

**దేశంలో చమురు కొరత లేదు: కేంద్రం** 5లో

**ప్రయాణికుడి ఫిర్యాదుతో ఐఆర్‌సిటిసికి 10లక్షల జరిమానా**

తెల్లవారకుండానే..

## తెల్లారిన బతుకులు

### మార్కాపురం వద్ద ఘోర ప్రమాదం టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు



గురువారం తెల్లవారుజామున మార్కాపురం వద్ద న ప్రమాదానికి గురై దగ్ధమవుతున్న ప్రైవేట్ బస్సు, టిప్పర్

**మార్కాపురం, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి :** మార్కాపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గురువారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొని చెల రేగిన మంటల్లో 14మంది సజీవ దహనం కాగా, 27 మంది తీవ్రంగా గాయ పడ్డారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుండి వింజ మూరుకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారంతెల్లవారు జామున 5.45గంటలకు మార్కాపురం సమీపంలోని పలకల క్వారీల >>2

### చిన్నారి సహా 14 మంది సజీవ దహనం

**27 మందికి తీవ్ర గాయాలు**

**ఉపాధి కూలీలు శ్రీరామనవమి వేడుకలకు తెలంగాణ నుంచి స్వగ్రామాలకు వెళ్తుండగా దుర్ఘటన**

**ఘటన ప్రదేశానికి తక్షణమే వెళ్లి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి**

**మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షలు పరిహారం ప్రకటించిన సిఎం చంద్రబాబు**



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

ఇక అమరావతికి

## చట్టబద్ధత!

**రేపు ప్రత్యేక అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం**

**పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశం**

**96 సివిల్ జడ్జిల కోర్టులు ఏర్పాటు**

**గురురాఘవేంద్ర ప్రాజెక్టులో 7 లిఫ్ట్ పథకాలు**

**వివిధ సంస్థల భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం**



గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు,డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రులు అచ్చెన్న, నారాయణ, రవీంద్ర, లోకేష్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ ఆదాయాన్ని వృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.?రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్ల వెళ్లే సమ యంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు,సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్5ను సవరించి, కొత్త రాజధానిగా అమరావతిఖి పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమో దం తెలుపనున్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై మంత్రివర్గం తీర్మానం చేసింది. ఏపీ పునర్విభజన చట్టం >>2



## ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

**రష్యానుంచి వస్తున్న చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి**

**అబుదాబిపై ఇరాన్ క్షిపణులతో దాడులు**

**ఇద్దరు భారతీయులు మృతి**

**ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు**

**అమర్చిన ఇరాన్**

**మళ్లీ ముదురుతున్న వార్**

**టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్, మార్చి 26:** మధ్యప్రాచ్యంలో నాలుగు వారాలుగా కొనసాగుతున్నయుద్ధం ఇప్పటికీ చల్లారేపరిస్థితులు కనిపించడంలేదు. గురువారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, ఇజ్రా యెల్‌పై ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్ మరోసారి గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులకుయత్నించింది. పనిలోపనిగా ఆదేశాల్లోని ఎయిర్‌పోర్టులు, కీలక స్థావరాలపైనా క్షిపణులు, డ్రోన్లతోమోతమోగించింది. ఇదిలా ఉంటే ట్రంప్ ఇప్పటికీ తన వైఖరిలో మార్పు కనిపించడంలేదని, అదే నియంతృత్వ ధోరణిలో కొనసాగుతున్నారని ఇరాన్ ఆరోపించింది. 15 డిమాండ్లతోకూడిన పత్రాన్ని పాకిస్తాన్ ద్వారా ఇరాన్‌కు చేరివేసినప్పటికీ వాటిలో ఏ ఒక్కటీ కూడా ఆమోదయోగ్యంగా లేదని, వాటిని అంగీకరించేపరిస్థితి లేదని ఇరాన్ తెగేసి చెప్పింది. మొత్తం అమెరికా స్థావరాలన్నిం టినీ ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులుచేయకూడదని, ప్రస్తుత యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరి హారం చెల్లించాలన్న డిమాండ్‌లు ఆమోదిస్తేనే యుద్ధం ఆగుతుందని ఇరాన్ తెగేసి చెప్పింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ఇరాన్‌లోని మరిన్ని నగరాలపై దాడులుచేసింది. ఇరాన్‌కు ఉన్న కీలకమైన ఇంధన వ్యవ స్థలే టార్గెట్‌గా దాడిచేసింది. అదే విధంగా >>2



## విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

**రాకపోకలు కొనసాగుతున్నాయన్న అధికారులు**

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త :** విశాఖపట్నం పోర్టుకు ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) రవాణా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయి. దేశీయ, అంతర్జాతీయ పోర్టుల నుంచి ఎల్పీజీ సరుకు తీసుకుని పలువురు నౌకలు విశాఖ చేరుకోనున్నట్లు పోర్టు అధి కారులు వెల్లడించారు. ఈ నెల 27న బీడబ్ల్యూ బిర్చ్ అనే ఎల్పీజీ నౌక 24 వేల మెట్రిక్ టన్నుల (టీఎంఎటి)గ్యాస్‌తో విశాఖపట్నంపోర్టుకు చేరుకోనుంది. ఈ నౌక >>2



## పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

**మంత్రి పార్థసారథి**

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపునకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏపీ సమాచార, పౌర సంబంధాల ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం నిర్వాసి తులను గత ప్రభుత్వం మోసం చేసిందని వివరించారు. అయితే తమ ప్రభుత్వ నిర్వా సితులకు ఎకరాకు ఇచ్చే పరిహారం రూ.12 లక్షలకు పెంచినట్లు మంత్రి పార్థసారథి తెలి పారు. పోలవరం నిర్వాసితుల పరిహారానికి రూ.565 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పీఎన్‌జీల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టామని మంత్రి పార్థసారథి తెలిపారు. పట్టణాల్లో 9 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పీఎన్‌జీ తీసుకుంటే ఉచిత గ్యాస్ రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. రాజధానిలో అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అమరావతిలో అగ్నిప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. అమరా వతిలో 2014లో అరటి తోటలు తగుల బెట్టా రని, ఇటీవల భూగర్భ పైపులు అగ్నికి దగ్ధమ య్యాయని మంత్రి తెలిపారు. అమ రావతి విధ్వంసం కోరే వారే పైపులు >>2

ఉగ్రలింక్‌లు..

## మరొకరి అరెస్టు

**ఏడుగురిని కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు**

**విజయవాడ,మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండి యాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలనే దురు ద్దేశంతో కార్యకలపాలు సాగించిన దేశద్రోహల మూలాలను విజయవాడ పోలీసు చేధిస్తుంది. ఇప్పటికే ఈ కేసులో మొత్తం 13 మందిని నింది తులుగా చేర్చారు. వీరిలో ఢిల్లీకి చెందిన లక్కీ అహ్మద్, రాజస్థాన్ జోథ్‌పూర్‌కు చెందిన జిషాన్, ముంబయికి చెందిన షేక్ ఫయాజ్ రెహ్మాన్, పూణెకు చెందిన షారూక్ ఖాన్, పశ్చిమ బంగాల్ బంకురాకు చెందిన మిర్ అషిఫ్ అలీ, బిహార్ ఔరంగాబాద్‌కు చెందిన అజ్మనుల్లా ఖాన్, దర్భంగకు చెందిన షాద్మాన్ దిల్‌కష్‌ను ఆయా రాష్ట్రాలకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ట్రా న్సిట్ వారెంట్‌పై వారందర్నీ విజయవాడకు తీసు కొస్తున్నారు. వారందరినీ కోర్టులో హాజరు పరిచే అవకాశముందంటున్నారు.ఇప్పటికే అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి,కోర్డు ఆదేశాలతో రిమాం డ్‌కు పంపారు. ఇక ఈ కేసులో తవ్వేకొద్ది భయాందోళనలకు గురిచేసే నిజాలు బయటపడు తున్నాయి. భారతదేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే లక్ష్యంగా విజయవాడకు చెందిన మహమ్మద్ రహమతుల్లా షరీఫ్‌ను విదేశీ హ్యాండ్లర్లు ప్రేరేపించినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తులో తేల్చింది. విదేశీ హ్యాండర్ల మార్గదర్శకాల మేరకే రహమతుల్లా షరీఫ్ మిర్జా సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లతో కలిసి యువతను జిహాద్ దిశగా సిద్ధం చేసినట్లు సీఐ సెల్ గుర్తించింది. వీరంతా సామాజిక మాధ్య మాల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు నిర్ధారించింది. పేలుడు పదార్థాలను ఎలా తయారు చేయాలో ఇంటర్నెట్ ద్వారా తెలు సుకొని ఆ దిశగా సిద్ధమవుతున్నట్లు గుర్తించింది. సామాజిక మాధ్యమాల ద్వార ఉగ్రవాద భావ జాలాన్ని వ్యాప్తి చేస్తున్న విజయవాడ, హైద రాబాద్,కర్ణాటక సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందినవారిని అరెస్టు >>2

## పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

**నెల రోజుల్లో లక్ష కనెక్షన్లే లక్ష్యం**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించి, సురక్షితమైన నిరంతర ఇంధన సరఫరాయే ధ్యేయంగా ముఖ్యమంత్రినాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుందని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు >>2





గురువారం ఘటనా స్థలం వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత



సంఘటనా స్థలం వద్ద వివరాలు తెలుసుకొంటున్న హోంమంత్రి అనిత, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

>> వద్దకు వెళ్ళేసరికి ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను తప్పించే ప్రయత్నంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కంకర లోడుతో వస్తున్న టిప్పర్ ఆయిల్ ట్యాంక్‌ను బస్సు ముందు భాగం ఢీకొట్టడంతో ట్యాంకర్ పగిలి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ట్యాంకర్ పగిలిన క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో కొంత మంది గాయాలతో తప్పించుకోగా 14మంది సజీవ దహనమయ్యారు. తెలంగాణరాష్ట్రానికి ఉపాధికోసం వలస వెళ్ళిన ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాలకు చెందిన ఉపాధి కూలీలు శ్రీరా మనవమి వేడుకలకు స్వగ్రామాలకు బయలుదేరారు. జగిత్యాలలో బుధవారం రాత్రి 8గంటల సమయంలో బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం తెల్లవారుఝామున ప్రమాదానికి గురయ్యింది. మరికొన్ని గంటల్లో గమ్యస్థానాలకు చేరుకోనున్న ఈ ఉపాధి కూలీలను మృత్యువు కబలించింది. తాము ప్రయాణిస్తున్న ట్రావెల్ బస్సులో సుక్షితంగా చేరుకుని శ్రీరామనవమి పండుగను జరుపుకుంటామని ఆనందకేలియాలలో వున్న తమ పాలిటి మృత్యు శకటమని భావించలేకపోయారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాల్సిన శ్రీరామనవమి వేడుకలు ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. తమవారి కోసం ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు వారు తిరిగిరాని లోకాలకు వెళ్ళడాన్ని జీర్ణించుకోలేక అల్లాడిపోతున్నారు. కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకునే అభాగ్యులు గాఢ నిద్రలోనే మృత్యు ఒడిలోకి చేరారు. అభమూ శుభమూ తెలియని 6నెలల చిన్నారితోపాటు మరో 13మంది సజీవ దహనం కాగా 27మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ

## తెల్లారిన బతుకులు

ఘోర రోడ్డు ప్రమాదంలో కొనకనమిట్ల మండలం, పెద్దారికట్ల గ్రామానికి చెందిన అంబటి అనిల్, కనిగిరికి చెందిన బందారు పద్మ, ఉదయగిరిమండలం, దాసరిపల్లెకు చెందిన ముత్తంగా వెంకటేశ్వర్లు, కనిగిరి చెందిన తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, లింగారెడ్డిపల్లెకు చెందిన ఉప్పు రమాదేవి, వెలిగండ్లకు చెందిన పొదిలి మహేంద్ర,పొదిలికి చెందిన ప్రభావతి, కత్తి జయరాములు, ఆత్మకూరు చిన్న, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతిలు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే మృతదేహాలు ఈ ప్రమాదంలో గుర్తు పట్టలేనివిధంగా కాలిపోయాయి. క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు అధికారులు మృతులను గుర్తించినట్లు తెలిపారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రమాదానికి గురైన మృతుల కుటుంబ సభ్యులకు, క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించారు. మార్కాపురం డిఎస్పీ నాగరాజు నేతృత్వంలో సిఐ సుబ్బారావు,ఎస్సైలు, సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. రాష్ట్రమంత్రులు అనిత, రామ్‌ప్రసాద్‌రెడ్డి. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా,కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యేలుకందుల నారాయణరెడ్డి, ఉగ్ర నర సింహారెడ్డి, వై.పాలెం టిడిపిఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు వైద్యశాలను సందర్శించి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు.

## రూ.5 లక్షల పరిహారం

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, జనార్దన్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాదం తీరుపై ప్రాథమిక సమాచారాన్ని సీఎంకు జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ఉన్నారని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. వారిలో 13 మంది మృతిచెందగా 22 మంది గాయపడినట్లు వివరించారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రమాదానికి గురైన హరికృష్ణ ట్రావెల్స్ బస్సు తెలంగాణలో జగిత్యాల నుంచి వస్తున్నట్లు చెప్పారు. బస్సు డ్రైవర్‌ను విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయినట్లు చెప్పారని సీఎంకు అధికారులు తెలిపారు. బస్సు ప్రమాదం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో తెలంగాణ సీఎస్ మాట్లాడారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు అధికారులకు సూచించారు.

## ఉగ్రలింక్‌లు.. మరొకరి అరెస్టు

>> చేసిన కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టారు. భారత్‌లో విధ్వంసాలకు పాల్పడేందుకు, జిహాదీ శిక్షణ కోసం పాకిస్థాన్,అఫ్ఘనిస్థాన్‌కు వెళ్లేందుకు సిద్ధం కావాలంటూ విదేశీహ్యాండ్లర్లైన అల్‌హాకీం షుకూర్ విజయవాడకు చెందిన రహమతుల్లా షరీఫ్‌ను ప్రేరేపించినట్లు దర్యాప్తులో తెలిసింది.ఈ క్రమంలో జిహాద్ శిక్షణకోసం అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ వెళ్లేందుకు సైతం సిద్ధమయ్యారు. అయితే 2025 జులైలో గుజరాత్ పోలీసులు సైఫుల్లా ఖరేషీని అరెస్టు చేయడంతో అప్రమత్తమై తమఉనికి చిక్కకుండా జాగ్రత్త పడ్డారు. ఆ తర్వాత విదేశీ హ్యాండ్లర్ అల్‌హాకీం షుకూర్‌తో మహమ్మద్ రహమతుల్లా, సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లకు పరిచయం ఏర్పడింది. అతని ఆదేశాల మేరకే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఐసిస్, అల్‌ఖైదా ఉగ్రవాదులతో వీరికి పరిచయాలు ఏర్పడ్డాయి.వీరంతా కలిసి జిహాద్ కోసం సిద్ధమయ్యారు.ఈ క్రమంలో వీరి గుట్టును పోలీసులు రట్టు చేసారు.ఈ కేసులో విజయవాడ పోలీసులు తాజాగా మరొకరిని అరెస్టు చేశారు. నిందితుడిని విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. నిందితుడిని బిహార్‌లో అదుపులో తీసుకున్న పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు.నిందితుడికి విజయవాడ కోర్టు జడ్జి ఏప్రిల్ 6 వరకు రిమాండ్ విధించారు.

## ప్రజలకు సిఎం శ్రీరామనవమి శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి 26.ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధర్మానికి, సుపరిపాలనకు శ్రీరామచంద్రుడు ప్రతీక అని కొనియాడారు. ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడైన శ్రీరాముడు అవతరించిన, ఆయన కల్యాణం జరిగిన పవిత్రమైన రోజే శ్రీరామనవమి అని చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఒక సందేశం విడుదల చేశారు. శ్రీరాముడు అంటేనే ప్రజారంజక పాలన అని, రామరాజ్యాన్ని స్థాపించుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. శ్రీరామచంద్రమూర్తి చూపిన బాటలో పయనిస్తూ, ఆయన సుగుణాలతో ప్రతి ఒక్కరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీరాముడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీలోని మార్కాపురం జిల్లాల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

## కల్తీ పాల ఘటన..సుమోటోగా తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:**బతెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైన రాజమహేంద్రవరం కల్తీపాల ఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు ఏపీ సీఎస్, డీజీపీకి నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. గత నెల జరిగిన ఈ ఘటనలో ఇప్పటి వరకు 17 మంది మృతి చెందగా, పలువురు చికిత్స పొందుతున్నారు.

# ఇక అమరావతికి చట్టబద్ధత!

>> 2014లోని సెక్షన్5ను సవరించాల్సిందిగా తీర్మానం చేసింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరును చేర్చాలని తీర్మానంలో ప్రస్తావించారు. ఎల్లుండి (మార్చి 28న) అసెంబ్లీలో 4 గంటలపాటు రాజధాని అమరావతిపై చర్చ పెట్టి తీర్మానించాలని నిర్ణయించారు. అనంతరం, పునర్విభజన చట్టంలో సవరణల కోసం ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈ చర్యతో అమరావతి రాజధానికి చట్టపరమైన భద్రత లభించనుంది. అమరావతి చట్టబద్ధతపై గతంలో పలు పరిణామాలు జరిగాయి. 2025 మే 8న కేబినెట్ ఆమోదించిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మే 12న కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపింది. ఈ తీర్మానాన్ని ఆమోదించాలంటూ రాష్ట్ర అసెంబ్లీలో తాజాగా తీర్మానం చేసి పంపించనున్నారు. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5 ను సవరించాల్సిందిగా తీర్మానం చేశారు.ఏ సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (2)లో కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలనీ ప్రభుత్వం భావిస్తుంది. రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ 2014 చట్ట పరిధిలో అమరావతి రాజధాని అనే పదాలను చేర్చాలి అని నేడు మంత్రిమండలిలో నిర్ణయించారు.అదేవిధంగా రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. జగజ్జీవన్ రామ్ జయంతి రోజు (ఏప్రిల్ 5) మొదలుకుని అంబేడ్కర్ జయంతి (ఏప్రిల్ 14) లోపు ప్రతీ నియోజకవర్గంలో 2 వేలు చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎంకుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు 33/11కేవీ సబ్ స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్ శాఖ ముందుకెళ్లాలన్నారు. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించారు.రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్ళ వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు.
ఈ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నీరుకొండలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు.

వీటితో పాటు, ఖనిజ లీజుల కేటాయింపులో వడ్డెర సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు.
2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసే ప్రతిపాదనకు, కుప్పం బాలికల పాఠశాలలో కొత్త పోస్టుల మంజూరుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ లోపు రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో 2000 చొప్పున సూర్యఘర్ కనెక్షన్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో పీఎం కుసుమ్ పథకం ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 33/11కేవీ సబ్ స్టేషన్‌ల వద్ద బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని.. ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకొచ్చి విద్యుత్ శాఖ ముందుకెళ్లాలని సూచించారు. చిత్తూరు జిల్లా కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ వంటి పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది

**వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు**

వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో మరో యువగళం హామీని మంత్రి లోకేశ్ నెరవేర్చారు. తాము కులవృత్తి చేసుకుని జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు ఇవ్వాల్సిందిగా పాదయాత్ర సమయంలో వడ్డెరలు లోకేశ్‌ను కోరారు. ఇచ్చిన మాట ప్రకారం వడ్డెరలకు మైనింగ్ లీజులు కేటాయించే అంశాన్ని లోకేశ్ క్యాబినెట్ ముందుకు తెచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పెంచడానికి వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే జీవో జారీ చేయనున్నారు.

**మంత్రులతో మంత్రి నారా లోకేశ్ విడిగా భేటీ**

క్యాబినెట్ సమావేశానికి ముందు తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ విడిగా భేటీ అయ్యారు. మార్చి 29న పార్టీ ఆవిర్భావ దినోత్సవం అన్ని ప్రాంతాల్లో పండుగలా నిర్వహించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో తెలుగుదేశం జెండా ఎగరాలన్నారు. సీనియర్ నాయకులను సన్మానించి వారితో మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి భోజనం చేయాలని తెలిపారు. అర్హులందరికీ ఫించన్ అందేలా చర్యలు తీసుకుందామని వెల్లడించారు. అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు.

## విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

>> భారతదేశంలోని ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు నుంచి బయలుదేరినట్లు సమాచారం. మార్చి 30న రెండు ఎల్పీజీనౌకలు విశాఖ చేరుకోనున్నాయి. నెదర్లాండ్స్‌లోని లోడింగ్ పోర్టు నుంచి 24 టీఎంఏటి ఎల్పీజీతో హెల్లాస్ గ్లాడియేటర్ నౌక రానుండగా, అమెరికా నుంచి 24 టీఎంఏటి గ్యాస్‌తో గ్యాస్ జూపిటర్ నౌక పోర్టుకు చేరుకోనుంది.ఇదిలా ఉండగా, గత నెలలో కూడా ఎల్పీజీ నౌకల రాకపోకలు నమోదయ్యాయి. ఖతార్‌లో లోడింగ్ పూర్తి చేసుకున్న లూపినస్ నౌక 22 టీఎంఏటి ఎల్పీజీతో ఫిబ్రవరి 26న విశాఖపట్నం చేరుకుని, మార్చి 3న తిరిగి బయలుదేరింది. అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి 26 టీఎంఏటి ఎల్పీజీతో వచ్చిన ఎవుకిర్ నౌక మార్చి 7న పోర్టుకు చేరుకుని, మార్చి 12న ప్రయాణంకొనసాగించింది.పోర్టులో ఎల్పీజీ దిగుమతులు కొనసాగుతుండటంతో ఇంధనసరఫరా వ్యవస్థకు మరింత బలాన్నిచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు.

# పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

>> అనుగుణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్‌పిజి ధరల పెరుగుదల సరఫరా ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని యుద్ధప్రాతిపదికన ప్రోత్సహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విజయవాడ,గుంటూరు,విశాఖపట్నం, తిరుపతి,నెల్లూరు,కాకినాడ, కర్నూల్లో రాబోయే 30రోజుల్లో లక్ష కొత్త పిఎన్జీ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఇందుకోసం మున్సిపల్ శాఖ నుంచి రావలసిన అనుమతులను కేవలం 24గంటల్లోనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అదేశించారని మంత్రి తెలిపారు.ఆధార్‌తోనే కనెక్షన్ గతంలో దీపం పథకం కింద లబ్ధిపొందిన వారందర్ని పిఎన్జీ నెట్ వర్క్‌లోకి చేర్చుతామని మంత్రి ప్రకటించారు.ఎల్‌పిజి సిలిండర్లతో పోలిస్తే ఇది30శాతం తక్కువ ఖర్చుతో కూడుకుందని చెప్పారు. ఇకపై సిలిండర్ అయిపోతుందన్న భయం,బుకింగ్ కోసం ఎదురుచూపులు ఉండవు.24గంటల నిరంతర పిఎన్జీ గ్యాస్ సరఫరాతో గృహిణులు కష్టాలు తీరనున్నాయని అని మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు.

# పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

>> తగలబెట్టి ఉండొచ్చని మంత్రి పార్థసారథి అన్నారు. పట్టణాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ (శివిబి) కనెక్షన్లను 9 లక్షల వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పీఎన్జీ వినియోగదారులకు దీపం పథకం కింద రాయితీలు కొనసాగించనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాలపై కూడా క్యాబినెట్ చర్చించి రోడ్ల నాణ్యత, వాహనాల అనుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

**అగ్ని ప్రమాదాలపై విచారణ:** ఇక అమరావతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించింది. కొన్ని ఘటనలు ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండొచ్చని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు. ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్5ను సవరించి, సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## వారం - వర్జ్యం

27-03-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
నవమి ఉ.10.08
పునర్వసు మ.3.26
వర్జ్యం : రా.11.15-రా.12.49
మ.ఉ.8.33-ఉ.9.22, 2)మ.12.37-మ.1.26
శుభసమయం:ఉ.10.30-11.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** విదేశాలలో ఉన్న మీ సన్నిహిత వర్గం తిరిగి చేరువ అవుతుంది. నరఘోష అధికంగా వుంటుంది.దైవబలం అవసరం.

**వృషభం:**శుభకార్యాలు మానసిక ప్రశాంతతకు కారణం అవుతుంది. ఆర్థిక వరమైన సర్దుబాటును అద్భుతముగా చేయగలుగుతారు.

**మిథునం:** మీ స్వంత ఆలోచనలు అమలు చేసే ముందు పూర్వపరాలు మీ జీవిత భాగస్వామితో చర్చించడం మరవవద్దు.

**కర్కాటకం:**ఒకానొక కీలక విషయంలో ఇతరుల సూచనలు పాటించి భంగపడ వలసి రావచ్చు. జాగ్రత్త వహించండి.

**సింహం:**వాహనాలు నడిపేటప్పుడు మెలుకువ అవసరం. సంగీత, సాహిత్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**కన్య :**కుటుంబ బాధ్యతలు సకాలంలో నిర్వహిస్తారు. సంతాన పురోభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**తుల :** వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించవలసి వస్తుంది. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** ముఖ్యమైన అతికీలకమైన పత్రాలు, డాక్యుమెంట్స్ భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక భావాలకు ప్రాముఖ్యత ఇవ్వడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుంది. నిదానమే ప్రధానమన్న ఆర్యోక్తిని పాటించండి.

**మకరం:** జీవిత భాగస్వామి అభి ప్రాయాలకు ఎక్కువగా ప్రాధ్యానతనిస్తారు. మాటమీద నిలబడే వ్యక్తిగా మంచిపేరు సంపాదిస్తారు.

**కుంభం:**మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారితో వాదించడం కన్నా దూరంగా ఉండటం మంచిదని భావిస్తారు.

**మీనం:** ఖర్చులను అదుపు చేసే చర్యలు ఎటువంటి ఫలితాలు ఇవ్వలేకపోతాయి. ఉద్యోగస్తులకు అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




## కాకినాడలో అంతర్జాతీయ రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్

### 15 దేశాలలోని 35కు పైగా పాల్గొంటున్న అంతర్జాతీయ కొనుగోలుదారులు

**కాకినాడ,మార్చి 26,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి:** అంతర్జాతీయ రివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ (ఆర్ బిఎస్ఎం) గురువారం కాకినాడ ఎస్ ఆర్ యం టి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ యం ఎస్ యం ఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎంఎస్ఎంఇ డిసి) ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఓ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మూడు రోజులపాటు కాకినాడ లో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని యం ఎస్‌యం ఈ, స్టార్టప్‌లకు అంతర్జాతీయ కొనుగోలు దారులతో నేరుగా కలిసే ఉచిత వేదికను అందిస్తుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తం గా 350కి పైగా ఈఎంఎస్ఎంఇఎస్ నమోదు చేసుకున్నాయి.ఈ ఆర్ బి ఎస్ యం లో 15 దేశాలకు చెందిన 35కి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇఎస్‌కు ఉన్న పోటీ ప్రయోజాలను దృష్టిలో ఉంచుకుని రెండు ముఖ్య ఎగుమతి రంగాల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేయడంపై వీరు ఆసక్తి చూపుతున్నారు.ప్రాధాన్య రంగాలైన వ్యవసాయ ఆహార ఉత్పత్తులు బియ్యం, మిల్లెట్స్, మసాలాలు, కాఫీ మరియు కాఫీ ఉత్పత్తులు, చక్కెర మరియు చక్కెర ఉత్పత్తులు, జీడిపప్పు, తినదగిన వంట నూనెలు మరియు కొవ్వులు, ప్రాసెస్ చేసిన మరియు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, పండ్లు మరియు వాటి ఉత్పత్తులు, పశువుల ఆహారం, వ్యవసాయ ఆధారిత మొక్కల మరియు కూరగాయల సారాలు, ఇతర విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు,టెక్స్టైల్స్ రెడీమేడ్ . ఈ రంగాలు కాకినాడ మరియు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న బలమైన వ్యవసాయ మరియు పారిశ్రామిక వనరులకు అనుకూలంగా ఉండి, ఎగుమతుల పెరుగుదలకు మంచి అవకాశాలను కల్పిస్తాయి.ఏపి యం ఎస్ యం ఈ సీఈవో విశ్వ. ఎంమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య, తరహా పరిశ్రమల ను శక్తివంతం చేయడంలో మరియు వాటిని ప్రపంచ మార్కెట్లతో అనుసంధానిం చడంలో పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఆర్ బి ఎస్ ఎం వంటి వేదికలు స్థానిక వ్యాపారులను అంతర్జాతీయ అవకాశాలతో కలిపే కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. కాకినాడ అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ, కాకినాడ మరియు తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ ప్రాసెసింగ్ మరియు అనుబంధ పరిశ్రమల్లో అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ ఆర్ బి ఎస్ ఎం ద్వారా స్థానిక ఎంఎస్ఎంఇ ఎస్ కు కొత్త ఎగుమతి అవకాశాలు లభిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఏ పి.యం ఎస్ యం ఈ డిసి చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఆవిష్కరణలు మరియు వ్యాపారారంగాలను ప్రోత్సహించే బలమైన వాతావరణాన్ని నిర్మిస్తున్నదన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నల్లపనేని మురళి మోహన్, పోతుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ప్రధన విజయరాం,నల్లే వీర ప్రసన్న, అంబటి భూలక్ష్మి ్మ,జగన్నాధరావు రాపర్ల, డా. చిన్నరాజు గుడిపూడి పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అంతకు ముందు ఎఫ్ఐఇఓ సదరన్ రీజన్ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఉన్నికృష్ణన్ కె ప్రారంభ వ్యాఖ్యలుచేశారు.ఈరివర్స్ బయ్యర్‌సెల్లర్ మీట్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇఎస్ కోసం రూ పొందించిన వేదికఅని, ఇది అంతర్జాతీయ కొనుగోలుబదారులతో నేరుగా సంప్రదింపులు జరపవచ్చు

# ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

>> ఇరాన్‌కూడా ఖతార్, సౌదీ అరేబియా, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలోని చమురు, గ్యాస్ క్షేత్రాలే లక్ష్యంగా దాడులుచేసింది. ఇదిలా ఉంటే భూతల దాడులుచేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రయత్నిస్తూ అందుకు మూల్యం కూడా తీవ్రస్థాయిలోనే ఉంటుందని, అదే జరిగితే ఆ రెండుదేశాలు అతిపెద్ద తప్పుచేసినట్లు భావించాల్సిందేనని అన్నారు. ఇరాన్ రాయబారి అలిబహ్రైనీ మాట్లాడుతూ హార్ముజ్ జలసంధిలో యధావిధిగా ఆ శతృదేశాలుమినహా ఇతర దేశాలకు రాకపోకలు యధావిధిగానే కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇదిలా ఉంటే అబూదాబిపై ఇరాన్‌జరిపిన క్షిపణి దాడుల్లో ఇద్దరుప్రాణాలు కోల్పోయారు. ఒకరు భారతీయుడు మృతుల్లో ఉన్నారు. యుఎఇ ఇరాన్‌క్షిపణులను అడ్డుకుంటున్నప్పటికీ క్షిపణి శకలాలు పడి ఇద్దరూ చనిపోయినట్లు తేల్చారు. ఇదిలా ఉంటే ఇరాన్‌దాడులను జోర్డాన్ తీవ్రంగా ఖండించింది. ఆదేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తోందని ఇరాన్‌పై మండిపడింది. కాగా బుధవారం జరిగిన దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్‌కోర్ నేవీచీఫ్ ఆలిరెజాతంగ్సిరిని మట్టుబెట్టామని ఇజ్రాయెల్‌ప్రకటించింది. చీఫ్‌తోపాటే మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతిచెందారని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్‌కట్జ్ వెల్లడించారు. హార్ముజ్‌జలసంధి మూసివేతను అలీరెజానే పర్యవేక్షించారన్న సమాచారంతో ఇజ్రాయెల్ ఆయన్నే టార్గెట్‌చేసుకుందని సమాచారం. అలాగే ఇరాన్‌కూడా ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణుమౌలిక సదుపాయాల పరిశ్రమలపైనా దాడులుచేసినట్లు ఐఆర్‌జిసి ప్రకటించింది. రష్యా చమురు రవాణా చేస్తున్న ట్యాంకర్ నౌకపై డ్రోన్ బోటు దాడి చేసింది. టర్కీ తీరం సమీపంలోని నల్ల సముద్రంలో ఈ సంఘటన జరిగింది. ఈ దాడి వల్ల నౌక బ్రిడ్జిపై పేలుడు సంభవించిందని, ఇంజిన్ రూమ్‌లోకి నీరు ప్రవేశించిందని తుర్కియే మీడియా పేర్కొంది. షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం సియెర్రా లియోన్ జెండా కలిగిన ఎంటి అల్టురా నౌక సుమారు 10 లక్షల బ్యారెల్స్ ముడి చమురుతో రష్యాలోని నోవోరోస్సిస్క్ ఓడరేవు నుంచి బయలుదేరింది. యూరోపియన్ యూనియన్, బ్రిటన్ దీనిపై ఆంక్షలు విధించాయి. ఇస్తాంబుల్ బోస్ఫరస్ జలసంధికి సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఈ ట్యాంకర్‌ను డ్రోన్ బోటు ఢీకొట్టినట్లు తుర్కియే వెల్లడించింది. తన మిత్రదేశం అయిన ఇరాన్‌కు రష్యా ఆపన్న హస్తం అందిస్తోంది. డ్రోన్లను సరఫరాచేయడంతోపాటు ఇరాన్‌కు శతృదేశాల సమాచారం మొత్తం తన నిఘా వ్యవస్థలతో అందించేందుకు ఏర్పాట్లుచేస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంలో అమెరికా ఏతరహాలో వ్యవహరించిందో అదే వ్యూహాన్ని ఇపుడు రష్యా ఇరాన్‌యుద్ధంపరంగా అమెరికాపై ప్రయోగించింది. అలాగే ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంచేసుకోవాలని భావిస్తే అమెరికా, ఇజ్రాయెల్‌సేనలు సమూలంగా నాశనం అవుతాయని హెచ్చరించిన ఇరాన్ ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు అమర్చినట్లు నిఘా సంస్థలు హెచ్చరించాయి. అలాగే అక్కడకు భారీగా బలగాలు కూడా తరలిస్తోంది.అమెరికాసైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పాలంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ పిలుపునిచ్చింది. అమెరికా బేస్‌లపై తమ దాడులకు భయపడియుఎస్‌సైనికులు ఇతరప్రాంతాల్లో తలదాచుకుంటున్నారని ఇరాన్ ప్రకటించింది. వీరికి ఆశ్రయం ఇచ్చిన దేశాలపైనా తాము దాడులుచేయాల్సి వస్తుందని హెచ్చరించింది. తమ దాడుల్లో మొత్తం 13సైనిక స్థావరాలు దెబ్బతిన్నట్లు ఇరాన్ ప్రకటించింది.

## జి7 కూటమి సదస్సుకు ప్రధాని మోడీ: జూన్ 15,17వరకూ ఫ్రాన్స్‌లో పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 26:**ప్రధాని మోడీ మరో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లనున్నారు. జూన్ 15 నుంచి 17 వరకు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 సదస్సులో పాల్గొంటారు. ఫ్రాన్స్ విదేశీ వ్యవహారాల మంత్రి జీన్‌నోయెల్ బారోట్ గురువారం అబ్బే డెస్ వాక్స్ డిసెర్నేలో జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారని వెల్లడించారు. ఈ మంత్రుల సమావేశంలో మధ్యప్రాచ్యంలోని పరిస్థితులపై విస్తృతంగా చర్చలు జరిపారు. హార్ముజ్ జలసంధిపై సంయుక్తంగా పని చేయడానికి సన్నిహిత సమన్వయ్యాన్ని కొనసాగించాలని భారతదేశంలోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం తెలిపింది. ఇక జి7 కార్యకలాపాలకు భారతదేశం అందించిన సహకారాన్ని ఫ్రాన్స్ అభినందించింది.

వార్త

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.

న- అంబేద్కర్

# హార్ముజ్ తెరుచుకుంటుందా!

మధ్యప్రాచ్యంలో నెలరోజులనుంచి కొనసాగుతున్న యుద్ధం ఇక సద్దుమణుగుతుందని భావిస్తున్నా రెండు దేశాల డిమాండ్ల జాబితాలను చూస్తే ఇప్పట్లో తగ్గుముఖం కనిపించడంలేదు. సరికదా మరింతగా దాడులు పెరిగే ప్రమాదం సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మూడుదేశాలకు మధ్య ఇప్పుడు కేంద్ర బిందువుగా హార్ముజ్ జలసంధి నిలిచింది. ఈ జలసంధి మీదుగా చమురు, గ్యాస్ రవాణాను పూర్తిగా నిలిపివేయడంతో ఇరాన్‌పై అగ్రరాజ్యానికి మరింత కోపం పెరిగిపోయింది. ఫలితంగానే బంకర్‌బస్టర్ బాంబులు, క్షిపణులు, ఎఫ్-35 విమానాలు వంటి వాటితో దాడులు చేసింది. అదంతా ఒక ఎత్తు. అసలు అరేబియా సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఓమన్‌లను కలుపుతూ ఈ జలసంధి ప్రయాణిస్తుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో 20శాతానికిపైగా ఈహార్ముజ్ మీదుగానే కొనసాగుతుంది. ఇరాన్‌పైయుద్ధం పుణ్యమా అని ఈ రవాణా ఇప్పుడు పూర్తిగా స్తంభించిపోయింది. ఫలితంగా ప్రపంచదేశాల్లో చమురు ధరలు కూడా పెరిగిపోయాయి. అప్పటివరకూ ఉన్న తక్షణ నిల్వలు కూడా కరిగిపోయాయి. యుద్ధం ప్రకటించినఅమెరికాలో కూడా ధరలు విపరీతంగా పెరిగాయని ఆ దేశ ప్రజాప్రతినిధులే ఒప్పుకుంటున్నారు. ఈ పరిణామాల క్రమంలో హార్ముజ్ జలసంధిని పూర్తిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూనే ఆ ప్రాంతం పూర్తిగా తమ పర్యవేక్షణలోనే కొనసాగాలని అమెరికా పట్టుబట్టడం చూస్తుంటే యుద్ధ విరమణకు అసలు అమెరికాకే ఇష్టం లేనట్లుగా కనిపిస్తోంది. హార్ముజ్ మార్గం శతాబ్దాలుగా ఇరాన్ పరిధిలోనే కొనసాగుతోంది. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని ఈ ప్రాంతం మీదుగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్ల నుంచి టోల్‌ఫీజు వసూలుకు కూడా నిర్ణయిస్తోంది. అదే జరిగితే ఒక్కొక్క నౌకనుంచి సుమారు 18 కోట్లకుపైగా ఇరాన్‌కు నిధులు అందుతాయి. ఈ పరిణామాలను ఇరాన్ ఎంతకూ అంగీకరించకపోయినా అటు అణ్వాయుధ తయారీ, ఇటు హార్ముజ్ ఈ రెండిం టిపైనే ఎక్కువగా దృష్టిసారించి చర్చలు జరపాలని అమెరికా పట్టుబడుతోంది. మధ్యవర్తిదేశాలు అమెరికా చెప్పినట్లు నడుచుకోవడం, అగ్రరాజ్యం ఇచ్చిన 15షరతుల లేఖను అందించడం మినహా సొంతంగా నిర్ణయాలు తీసుకునే వీలులేదు. అందువల్ల ఇప్పుడు హార్ముజ్ జలసంధిని ముడిపెట్టి అమెరికా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తోంది. ప్రపంచంలో అగ్రరాజ్యంగా తాము తప్పమరొకరు ఉండకూడదన్న లక్ష్యం ట్రంప్‌లో ఇప్పటికీ స్పష్టంగా కనిపిస్తోంది. మాగా నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఇప్పుడు చిన్నదేశాల్లో తమ దేశ సైనిక, వైమానిక స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, దారికిరాని దేశాలను సైనిక చర్యతో లొంగదీసుకోవడం అనేది అమెరికాకు ఇప్పటికిప్పుడు అలవడిన వైఖరి కాదు. ఆది నుంచి కూడా అమెరికాది ఇదే దారి. ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధవిరమణ ప్రతిపాదన తెచ్చింది కూడా అమెరికాయే. ముఖ్యంగా మిత్ర దేశాలైన గల్ఫ్‌దేశాలపై ఇరాన్ దాడులుఅమెరికాను మరింత ఇరుకునపెట్టాయి. చమురు స్థావరాలతోపాటు వాణిజ్య స్థావరాలపైనాదాడులు చేస్తుండటంతో అమెరికాకు చిక్కుపరిస్థితి ఎదురైంది. స్వదేశంలోనూ ఎదురవుతున్న అసమ్మతి దీనికితోడు యుద్ధవ్యయం తడిసిమోపెడు కావడం వంటివి కారణాలుగా కనిపిస్తున్నా ముఖ్యంగా హార్ముజ్ జలసంధిని మూసివేయడం అనేది కేవలం అమెరికా వల్లనేనని ప్రపంచదేశాలు దుమ్మెతిపోస్తున్నాయి. అందుకే ఇప్పుడు తమడిమాండ్ల జాబితాలో హార్ముజ్‌ను ప్రధానంగా అమెరికా ప్రస్తావిస్తోంది. వారంలో900కి పైగా నౌకలు, ట్యాంకర్లు ఈ ప్రాంతంమీదుగా తమతమ గమ్యస్థానాలకు వెళుతుంటాయి. రోజుకు 100నుంచి138 వరకూ వాణిజ్యనౌకలు ఈప్రాంతం మీదుగానేవెళతాయి. ఇప్పుడు చమురు, సహజవాయువులే కాకుండా ఎరువులు, రసాయనాలు కూడా ఈప్రాంతం మీదుగానే వెళుతుంటా యి. ఇప్పుడు మూసివేత కారణంగా పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించేందుకు గల్ఫ్ ఆఫ్ ఓమన్‌లోనే నిలిచిపోయాయి. 95శాతం ట్రాఫిక్ నిలిచిపోయిందనే అంచనా. ఇప్పుడున్న పరిస్థితుల్లో యుద్ధవిరమణ చర్చలు ఎప్పుడు ప్రారంభం అవుతాయి? ఎప్పటికి ముగిసేను? ఈప్రాంతం మీదుగా నౌకల రవాణా సజావుగా ఎప్పటినుంచి పునరుద్ధరణ అవుతుందనేది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. అమెరికా విధించిన షరతులు ఆచరణ యోగ్యం కానివని, హార్ముజ్ రవాణాపై తమపర్యవేక్షణ మాత్రమే ఉండాలని ఇరాన్ పట్టుబడుతోంది. రోజుకు కనీసం 21 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈగల్ఫ్ జలసంధి మీదుగా వెళుతుంది. బ్యారెల్ వందడాలర్లకు మించుతున్న తరుణంలో వర్ధమాన దేశాల ఆర్థికవ్యవస్థలకు మరింత వ్యయభారంఅవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రోజుకోవిధంగా స్పందిస్తున్న తీరుతెలిసిందే. చర్చలకు ఇరాన్‌వచ్చిందనిముందు ప్రకటించి న ట్రంప్ ఐదురోజులు బ్రేక్ ప్రకటించామని తర్వాతఆపై అణుఉత్పత్తి, శుద్ధిపై పెట్టిన ఆంక్షలు ఇలా రోజుకోతీరులో కొనసాగాయి. అందుకే ఈ పర్షియన్‌దేశం ట్రంప్‌ను విశ్వసించడంలేదు. మధ్యవర్తిత్వానికి పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియేవంటి దేశాలు భుజాలగెరేసుకునిముందుకు వచ్చినా ఇరాన్ సుతరాము స్పందించలేదు. జలసంధిపర్య వేక్షణ వదులుకోవడం వీలుకానేకాదని స్పష్టం చేసింది. పైగా సుంకం వసూలు చేస్తే అమెరికా చేసిన నష్టాన్ని మొత్తం భర్తీచేసుకోవచ్చన్న ధీమాతోకూడాఉంది. వీటన్నింటి నేపథ్యంలో హార్ముజ్‌మీదుగా రాకపోకలుసాగడమనేది కూడా జవాబులేని ప్రశ్నగా మారుతోంది. ఇవన్నీ పక్కనపెడితే చర్చలపునరుద్ధరణ సాధ్యమేనా? జలసంధిపై ఉభయతారకమైన ఒప్పందం వీలవుతుందా అన్నది ప్రపంచదేశాలకు మిలియన్ డాలర్లప్రశ్నగా మారింది.



పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

శామ్యూల్ జాన్సన్



లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.

రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### చట్ట సభల్లో సీట్ల కోసం

చట్టసభల్లో సీట్ల పెంపు కోసం కేంద్రం చర్యలు మొదలు పెట్టింది. నియోజక వర్గాలపెంపుపై వివిధ రాష్ట్రాల, రాజకీయ పక్షాల అనుమానాలు, ఆందోళనల్ని తాత్కాలికంగా నివారించేలా మధ్యేమార్గాన్ని ఎన్నుకుంది. వాస్తవానికి 2029 ఎన్నికల నుండి, తాజాగా జరిగే 2026 జనాభా లెక్కలప్రకారంనియోజక వర్గాల్ని పునర్విభజించుకోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసినందున ఉత్తరాది రాష్ట్రాల కన్నా సీట్ల నిష్పత్తిలో వెనకబడతాయని ఆందోళన ఉంది. తద్వారా తమ పలుకుబడి, చట్టసభల్లో బలంతగ్గిఅసమానతలు పెరుగుతాయని, ఉత్తరాది రాష్ట్రాల మాటే చెల్లుబాటు అవుతుందని అనుమానపడ్డాయి. ఆస్థితిని ఎలాఎదుర్కోవాలా అన్నది, ఏ పద్ధతిలో సీట్ల పెంపు జరిగితే తక్కువ నష్టం, ఎక్కువ న్యాయం జరగవచ్చునని మల్లగుల్లాలు పడుతున్నాయి. 2026జనాభా ప్రాతిపదికన కాకుండా2011జనాభా లెక్కల్నిగణనలోకి తీసుకుందామని. తద్వారా వచ్చే ఎన్ని కలకి ఆఖరునిమిషం మార్పులుకాకుండాచేర్పులు చెయ్యొచ్చని.

- డా.డి వి జి శంకరరావు, విజయనగరం

### పర్యావరణాన్ని కాపాడుకోవాలి

**ఎండాకాలంలో** ఎండవేడిమికి చెట్ల ఆకులు అప్పుడప్పుడు రాలిపోతుంటాయి. ఎక్కువగా రాలిపోయిన ఆకులను అనేకులు తగలబెడుతూ పర్యావరణానికి హాని చేకూరుస్తున్నారు. రాలిన ఆకులు తేలికగా భూమిలో కలిసిపోయో పూర్తి పర్యావరణ హితమైనవి. రాలిన ఆకులను వ్యర్థం చేయకుండా తిరిగి ఉపయోగిస్తే ప్రయోజనమే కాక పర్యావరణానికి పాటుపడిన వాళ్ళం అవుతాం. రాలిన ఆకులను నీటిలో కొన్ని రోజులు నానబెట్టి సేంద్రియ ఎరువుగావాడుకోవచ్చు. రాలిపోయిన ఆకులనుచెట్ల మొదళ్లలో వేయటం వల్ల చెట్లకు పోసిన నీరు గాలిలో త్వరగా ఆవిరి కాకుండా చెట్లకు రక్షణగా ఉంటాయి.

- కె. వెంకట మూర్తి, సికింద్రాబాద్

### అధికారుల నిర్లక్ష్యం

ఎస్సి, ఎస్టీ దివ్యాంగులకు వికలాంగుల హక్కుల చట్టం ఉన్నాకుడా ఈవర్గాల ప్రజలకుఅన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ఈ వర్గాల ప్రజలకు ఇండ్లస్థలాలుపంపిణీచేస్తే కొనుగోలు అమ్మకాలుఈఎస్సి, ఎస్టీ, వికలాంగులు మాత్రమే చేయాలి. కానీ బిసిఇతర కులాలవాళ్లు ఈ కాలనీలో కొనుగోలుచేసి ఎక్కువవిస్తీర్ణం రాసుకొని పక్క ఇంటి వారి స్థలం అక్రమంగా ఆక్రమించుకుంటున్నారు.

- కదురు శ్రీనివాస్, వరంగల్ జిల్లా

### రిటైర్మెంట్ తర్వాత కూడా పోరాటమేనా?

రిటైర్మెంట్ అనేదిఉద్యోగ జీవితానికి ముగింపుమాత్రమే కాదు ఆజీవితం మొత్తం చేసినకష్టానికి లభించేగౌరవప్రద మైనప్రతిఫలంకూడా. అయితే ఇటీవల వెలుగులోకి వస్తున్న సంఘటనలు ఈ భావనను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో తమ శక్తిని అర్పించిన ఉద్యోగులు, రిటైర్మెంట్ తర్వాత తమకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం కోర్టుల మెట్లు ఎక్కాల్సివస్తోంది. ఇంకా దారుణం ఏమిటంటే, ఈ బకాయిలకోసం ఎదురుచూస్తూనే కొందరు ప్రాణాలు కోల్పోతున్నారనే విషాదవార్తలువినిపిస్తున్నాయి. ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన రిటైర్డ్ ఉద్యోగుల పిటిషన్లపై కోర్టు చేసిన వ్యాఖ్యలు పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఏప్రిల్ 9వ తేదీలోగా పెండింగ్ బకాయిలను చెల్లించాలని హైకోర్టు ఆదేశించడం, అలాగే ఫైనాన్స్ సెక్రటరీ హాజరు కానందుకు కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రజల చూపు పెట్రోల్ వైపు

దేశ ప్రజలు చూపు మొత్తం పెట్రోల్, డీజిల్ బంకుల వైపే. సామాజిక మాధ్యమాలు సృష్టించే అపోహలు, కొరత పేరుతో మోటార్ బండ్లతో, క్యాన్లతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరిన ప్రజలు, సామాజికమాధ్యమాలు సృష్టించే తప్పుడు, అవాస్తవ ప్రచారం వలన నలిగిపోతున్న దేశ ప్రజలు, ఇలాంటి తప్పుడు వార్తలను ఎప్పటికప్పుడు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన విలువైన అవసరాలు ఉన్న ఈ తరహా వార్తలతో ప్రజలు పెట్రోల్ వైపే మొగ్గు చూపుతుండడం గమనార్హం. ప్రజలారా ఆలోచించండి ముందుకు కదలండి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### రైల్వే టర్మినల్ వినియోగంలోకి తేవాలి

ఉత్తర, దక్షిణ ప్రాంతాలలోని పట్టణాలను కలుపుతూ ఫామ్ చేయబోయే రైల్వే కారిడార్‌లు దేశాభివృద్ధికి ఒక గ్రోత్ కనెక్టర్స్‌లాగ మారబోతున్నాయి. ఈసారి బడ్జెట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్నది కాదు అని నిశ్చితంగా చెప్పవచ్చు. అందులో ముఖ్యంగా హైదరాబాద్ చెన్నై, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్ పూణే ప్రాజెక్ట్స్ తెలంగాణకు పచ్చలా హారంలాగా ఉంటాయి అనడంలో సందేహం లేదు. ఇక శంషాబాద్ కేంద్రంగాఫామ్ అయ్యే రైల్వేటర్మినాల్ ఒక మహోజ్వల గట్టం పూర్తి స్థాయిలో కనుక వినియోగంలోకి ఈ ప్రాజెక్ట్ వస్తే సేవల రంగం పెద్ద మొత్తంలో అభివృద్ధి చెందుతుంది.

- భారత అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# ఆకలి తీర్చడమూ 'అక్షరం' బాధ్యతే

**పుస్తకాలు పంపిణీ చేయడాన్ని తప్పు పట్టడం అంటే జ్ఞాన ప్రసారాన్ని నిరోధించడమే. నిరుపేద విద్యార్థులను బడివైపు ఆకర్షించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి మధ్యాహ్న భోజనం ఒక ప్రధాన ఆయుధం. ఈపథకం లేకపోతే బళ్లలో హాజరు శాతం పడిపోయి, పేదలు విద్యకు మరింత దూరమవుతారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి తప్ప, ఆకలి తీర్చే అన్నం గిన్నెను అపహాస్యం చేయడం న్యాయం అనిపించు కోదు. ఆధ్యాత్మిక వేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి తప్ప, సామాజిక బాధ్యతను మరిచి అమానవీయ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. పేద విద్యార్థుల ప్రాథమిక హక్కులను కించపరిచేలా చేసిన ఈవ్యాఖ్యలు, సమాజంలో ఆయన పట్ల ఉన్న గౌరవానికి తీరని నష్టాన్ని చేకూర్చాయి. అక్షరం అనేది హక్కు, అది ఎవరి దానం కాదు.**

మర్రాపు వసుంధరా దేవి

భారతదేశం వంటి భిన్నత్వంతో కూడిన దేశంలో సమాజంపై ఆధ్యాత్మిక ప్రవచనకారుల ప్రభావం అపారం. వారు చెప్పే ప్రతి మాట వేలాది మంది ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తుంది. అటువంటి గౌరవప్రదమైన స్థానంలో ఉండి, దేశ అత్యున్నత 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకున్న గరికపాటి నరసింహారావు గారు ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వ్యాఖ్యలునాగరిక సమాజాన్ని విస్మయానికి గురిచేశాయి. 'అన్నం కోసం, పుస్తకాల కోసం స్కూలుకు రావడమేంటి? చదివితే చదవమనండి, మానేస్తే మానేయమనండి' అన్న ఆయన మాటలు కేవలం అనుచితం మాత్రమే కాదు, అవి అత్యంత అమానవీయమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవి. నిజానికి చదువు అనేది ఎవరో పెట్టే భిక్షకాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ ప్రకారం 6 నుండి 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత. ఇది ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు. 'మానేస్తే మానేయమనండి' అని అనడం ద్వారా మనం ఒక తరాన్ని అంధకారంలోకి నెట్టే ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్నామని ఆయన గ్రహించలేకపోయారు. విద్య అనేది కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే కాదు, అది ఒక వ్యక్తి గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన జ్ఞానాన్ని పొందే మార్గం. మధ్యాహ్న భోజన పథకాన్ని కేవలం 'ఉచితం' అనే సంకుచిత పదంతో ముడిపెట్టడం అజ్ఞానమే అవుతుంది. 2001లో 'పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిస్తూ, దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వండిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించింది. ఆకలితో ఉన్న కడుపు పాఠాన్ని వినలేదు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 సర్వే ప్రకారం భారతదేశంలో 35 కంటే ఎక్కువ మంది పిల్లలు 'స్టంటింగ్' (వయస్సుకి తగ్గ ఎత్తు లేకపోవడం)తో బాధపడుతున్నారు. ఇలాంటి స్థితిలో పాఠశాలల్లో ఇచ్చే గుడ్డు, పౌష్టికాహారం ఒక విలాసం కాదు, అది వారి కనీస అవసరం. ఇది పిల్లల 'రైట్ టులైఫ్' (ఆర్టికల్ 21)లో భాగమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన బాలల హక్కుల ఒడంబడిక (యుఎన్‌సిఆర్‌సి) ప్రకారం కూడా ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆహారం, రక్షణ పొందే హక్కు ఉంది. పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం అనేది



ప్రభుత్వాలు చేస్తున్న 'దానం' కాదు, అది ప్రజాస్వామ్య దేశంలో రాజ్యపు విధి. వనరులు లేని పేద విద్యార్థులకు ఈ కనీస సౌకర్యాలు కల్పించకపోతే, విద్య కేవలం ధనికులకే పరిమితమై సామాజిక వివక్షకు దారితీస్తుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలు కేవలం మన దేశానికే పరిమితం కాదు. అభివృద్ధి చెందిన దేశాలలో కూడా విద్యార్థులకు పౌష్టికాహారం అందించే సంప్రదాయం ఉంది. అమెరికాలోని 'నేషనల్ స్కూల్ లంచ్ ప్రోగ్రామ్ (ఎన్‌ఎస్‌ఎల్‌పి)' ద్వారా ప్రతిరోజూ సుమారు 3 కోట్ల మంది విద్యార్థులకు ఉచిత లేదా రాయితీ ధరకే భోజనం అందుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థ కలిగిన ఫిన్లాండ్లో 1948 నుండి అందరికీ ఉచితపాఠశాల భోజనాన్ని ఒక 'సోషల్‌ఇన్వెస్ట్మెంట్'గా భావిస్తున్నారు. మన కంటే ఆర్థికంగా ఎంతో బలంగా ఉన్న దేశాలే విద్యార్థుల ఆకలిని తీర్చడం ప్రభుత్వ విధిగా భావిస్తుంటే, మన దేశంలో అటువంటి పథకాలను హేళన చేయడం విచారకరం. గరికపాటి వారు గతంలో కూడా అనేక సందర్భాల్లో మహిళల పట్ల, వివిధ సామాజిక వర్గాల పట్ల వివాదాస్పద, వాస్తవ దూరమైన వ్యాఖ్యలు చేశారు. ఆధ్యాత్మికత పేరుతో పాతకాలపు ఛాందస భావాలను రుద్దడం, ఆధునిక సామాజిక మార్పులను కించపరచడం న్యాయం కాదు. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది, కానీ అది వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేలా ఉండాలి తప్ప, నిరుపేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదు. ప్రవచనకర్తగా గరికపాటి గారికి ఉపాధ్యాయులపై ఉన్న పని భారం పట్ల సానుభూతి ఉంటే, దానిని నేరుగా ప్రభుత్వానికే విన్నవించాలి. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, వారి సమయం వృధా కాకుండా చూడాలని పాలకులను డిమాండ్ చేయవచ్చు. అంతేగానీ, ఉపాధ్యాయుల భుజంపై తుపాకీ పెట్టి అట్టడుగు వర్గాలకు చెందిన పేద విద్యార్థుల వైపు గురిపెట్టడం ఏమాత్రం సమర్థనీయం కాదు. పుస్తకాలు పంపిణీ చేయడాన్ని తప్పు పట్టడం అంటే జ్ఞాన ప్రసారాన్ని నిరోధించడమే. నిరుపేద విద్యార్థులను బడివైపు ఆకర్షించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి మధ్యాహ్న భోజనం ఒక ప్రధాన ఆయుధం. ఈపథకం లేకపోతే బళ్లలో హాజరు శాతం పడిపోయి, పేదలు విద్యకు మరింత దూరమవుతారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి తప్ప, ఆకలి తీర్చే అన్నం గిన్నెను అపహాస్యం చేయడం న్యాయం అనిపించు కోదు. ఆధ్యాత్మిక వేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి తప్ప, సామాజిక బాధ్యతను మరిచి అమానవీయ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. పేద విద్యార్థుల ప్రాథమిక హక్కులను కించపరిచేలా చేసిన ఈవ్యాఖ్యలు, సమాజంలో ఆయన పట్ల ఉన్న గౌరవానికి తీరని నష్టాన్ని చేకూర్చాయి. అక్షరం అనేది హక్కు, అది ఎవరి దానం కాదు.

# యుద్ధం ..గ్లోబల్ ఎకానమీకి మరణశాసనం

డా. చిట్యాల రవీందర్

మానవ చరిత్రలోయుద్ధం అనేది ఎప్పుడూ ఒక విషాదమే, కానీ 21వ శతాబ్దపు యుద్ధాలు కేవలం ప్రాణ నష్టానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మూలాల నుంచి కదిలించివేస్తున్నాయి. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో మనం చూస్తున్న పరిణామాలు గమనిస్తే, యుద్ధం అనేది దేశాల మధ్య సరిహద్దు వివాదం మాత్రమేకాదు, అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి సామాన్యుడి జేబుపై పడుతున్న భారమని స్పష్టమవుతోంది. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడులు, అంతకుముందు రష్యా, ఉక్రెయిన్ సంక్షోభం, గాజాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు అన్నీ కలిసి ప్రపంచాన్ని ఒక అనిశ్చిత ఆర్థికస్థితిలోకి నెట్టేశాయి. అమెరికా ఇజ్రాయిల్ కూటమి వర్సెస్ ఇరాన్ యుద్ధం చమురు మార్కెట్‌లో పెనుప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ బలగాలు ఇరాన్ సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రాంతాలపై జరిపిన దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక హెచ్చరికగా మారాయి. ఇరాన్ ప్రపంచంలోని అతిపెద్ద చమురు ఉత్పత్తిదారులలో ఒకటి మాత్రమే కాదు, ఇది 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' వంటి కీలకమైన సముద్ర మార్గాన్ని నియంత్రిస్తుంది. ఈ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రతిసారీ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటుతున్నాయి. అమెరికా జోక్యం ఈ యుద్ధాన్ని మరింత సంక్లిష్టం చేయడమే కాకుండా, పశ్చిమ దేశాలకు, మధ్యప్రాచ్య దేశాలకు మధ్య ఉన్న వాణిజ్య సంబంధాల ను దెబ్బతీసింది. ఇరాన్ తనపై జరిగిన దాడులకు ప్రతి స్పందనగా ప్రపంచ చమురు సరఫరాను అడ్డుకుంటే, పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, ప్రతి వస్తువు ధర సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతుంది. ఇది కేవలం ఒక యుద్ధం కాదు, గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీపై జరిగిన దాడి. యుద్ధాల వల్ల గత ఐదేళ్ల విధ్వంసం, సప్లై చైన్, ఆహార భద్రతపై గొడ్డలి పెట్టులాంటిది. గత ఐదు సంవత్సరాలు గా ప్రపంచం కోలుకోలేని దెబ్బలు తింటూనే ఉంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుండి ప్రపంచానికి ధాన్యపు



గిన్నెలుగా ఉన్న ప్రాంతాలు రణక్షేత్రాలుగా మారాయి. ఉక్రెయిన్ నుండి ఎగుమతి అయ్యే గోధుమలు, మొక్కజొన్న, సన్‌ఫ్లవర్ ఆయిల్ సరఫరా నిలిచిపోవడంతోఆఫ్రికా, ఆసియాలోని అనేక పేద దేశాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. ఒకవైపు రష్యాపై విదేశీ ఆంక్షలు, మరోవైపు ఉక్రెయిన్ పోర్టుల మూసివేత వల్ల అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోయాయి. యుద్ధంవల్ల కలిగే ఆర్థిక నష్టం అంటే కేవలం బాంబుల ఖర్చు మాత్రమే కాదు, ఆగిపోయిన ఎగుమతులు, దిగుమతుల వల్ల కలిగే నష్టం కొన్ని లక్షల కోట్ల డాలర్లలో ఉంటుంది. ఆధునిక యుద్ధాలు కేవలం నేలపైనే కాదు, సైబర్ స్పేస్‌లో కూడా జరుగుతున్నాయి. అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య జరుగుతున్న ఘర్షణల్లో సైబర్ దాడులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలు, విద్యుత్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు ప్రమాదంలో పడ్డాయి. ఒకచిన్న సైబర్ దాడి వల్ల కొన్ని నిమిషాల్లోనే వందల కోట్ల డాలర్ల లావాదేవీలు ఆగిపోవచ్చు. దీనివల్ల టెక్ కంపెనీల షేర్లు పడిపోవడం, మార్కెట్‌లో అనిశ్చితి నెలకొనడం వంటివి పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి. ప్రపంచ దేశాలు తమ జీడీపీలో అధిక భాగాన్ని ఇప్పుడు రక్షణ రంగానికి కేటాయిస్తున్నాయి. అమెరికా తన అత్యాధునిక ఆయుధాల ను ఇజ్రాయిల్‌కు సరఫరా చేయడం కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చుచేస్తోంది. అదే నిధులను పేదరిక నిర్మూల నకు లేదా పర్యావరణ పరిరక్షణకు వాడితే ప్రపంచంఎంతో బాగుండేది. యుద్ధంలో ప్రాణాలు కోల్పోతున్న యువత ఆయా దేశాల మానవ వనరుల ఉత్పాదకతను దెబ్బతీస్తోం ది. ఒక ఇంజనీర్ లేదా ఒక డాక్టర్ యుద్ధంలో మరణిస్తే, అది ఆ సమాజానికి తీరని ఆర్థిక, మేధోపరమైన లోటు. శాంతి లేనిదే సంపద లేదు అనే విషయం గుర్తుపెట్టుకో వాలి. ఈ యుద్ధాల వల్ల కలిగే ఆర్థిక నష్టం అపరిమితం. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ వంటి దేశాల మధ్య ఘర్షణ లు ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం వైపు నడిపిస్తు న్నాయా అన్న భయం కలుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య పోరులో అభివృద్ధి చెందుతున్న దేశాలు బలిపశువులవుతున్నాయి. యుద్ధం ముగిసినా, ఆదేశాలను పునర్నిర్మించడానికి అయ్యే ఖర్చు, దశాబ్దాల పాటు ప్రజలు అనుభవించే పేదరికం యుద్ధం కంటే భయంకరంగా ఉం టాయి. సంపద అనేది శాంతి ఉన్నప్పుడే వృద్ధి చెందు తుంది. ప్రపంచ దేశాలు ఇకనైనా విద్వేషాలను వీడి ఆర్థిక సహకారం వైపు మొగ్గు చూపకపోతే, భావితరాలకు మనం ఒక చితిమంటల ప్రపంచాన్నిమిగిల్చిన వారమవుతాము.

# గిరిజనులు లేని గ్రామాలు మైదాన ప్రాంతాలు!

మానిక్.డోంగ్రే

భారతదేశం వైవిధ్యభరితమైన సంస్కృతి, సంప్రదాయాలు, వర్గాలతో కూడిన గొప్ప దేశం. ఈ దేశంలో నివసించే గిరిజనులు తమ ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, సంప్రదాయ జ్ఞానంతో ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్నారు. చరిత్రలో చాలాకాలం పాటు గిరిజన సమాజం ప్రధాన అభివృద్ధి ధార నుండి దూరంగా ఉండిపోయింది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల వంటి ప్రాథమిక అవకాశాలు వారికి సరైన స్థాయిలో అందలేదు. ఈపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో ముఖ్యంగా గిరిజనుల అధిక జనాభా ఉన్న ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడం ఒకముఖ్యమైన చర్య. ఈ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను రక్షించేందుకు వారి అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రత్యేక చట్టాలు, నియమాలు అమలు చేయబడుతున్నాయి. ముఖ్యంగా1/70 భూ చట్టం ద్వారా గిరిజనుల భూమిని గిరిజనేతరులకు అమ్మడం లేదా బదిలీ చేయడం నిషేధం. అలాగే పేసా-1996 చట్టం ప్రకారం గ్రామ సభకు ప్రత్యేక అధికారాలు, భూమి వినియోగం, అడవి వనరులపై ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఈ చట్టాల ప్రధాన లక్ష్యం గిరిజనుల భూమి, సంస్కృతి, జీవన విధానాన్ని కాపాడటం. ఏజెన్సీప్రాంతాల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం గిరిజన సమాజాన్ని రక్షించడం. వారికి సమాన అవకాశాలు కల్పించడం. ఈ ప్రాంతాల్లో గిరిజనుల భూమి హక్కులను కాపాడటానికి ప్రత్యేక చట్టాలు అమలు చేయబడుతున్నాయి. అడవులపై హక్కులు, భూముల పరిరక్షణ, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. గిరిజనుల భూములు ఇతరులు ఆక్రమించకుండా ఉండేందుకు భూమి కొనుగోలు విక్రయాలపై కఠినమైన నియమాలు అమలు చేస్తారు. ఈ చర్యల ద్వారా గిరిజనుల ఆర్థిక, సామాజిక భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగలు లేకపోయినా కూడా ఆ గ్రామాలు ఇప్పటికీ ఏజెన్సీ గ్రామాలుగా కొనసాగుతున్నాయి. ఇది సరైన అధ్యయనం లేకుండా గతపాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల ఫలితంగా గిరిజనులు లేని, అతి తక్కువ మంది గిరిజనులు ఉన్న కొన్ని గ్రామాలు కూడా ఏజెన్సీ ప్రాంతాల జాబితాలో చేర్చబడ్డాయి. అయితే చట్టపరమైన మార్పులు జరగకపోవడం వల్ల ఇప్పటికీ ఆ గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగానే కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితి వల్ల అక్కడ నివసిస్తున్న గిరిజనేతర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భూమి హక్కులు, ప్రభుత్వ పథకాల లబ్ధి, పరిపాలనలో భాగస్వామ్యం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాల ప్రకారం గిరిజనేతరులు భూమి కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చాలా కష్టతరమైన విషయం. కొన్ని సందర్భాల్లో పూర్తిగా నిషేధం కూడా ఉంటుంది. దీనివల్ల గిరిజనేతర రైతులు తమ భూములను అమ్ముకోవడం లేదా కొత్త భూములు కొనుగోలు చేయడం కష్టమవుతోంది. అవసరాల సమయం



లో భూమిని విక్రయించాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ చట్టపరమైన పరిమితుల కారణంగా అది సాధ్యం కాక ఇబ్బందులు పడుతున్నారు. భూమిపై స్పష్టమైన యాజమాన్యాలు హక్కులు లేకపోవడంతో బ్యాంకులు సైతం రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. ఈ పరిస్థితి వారి ఆర్థిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇక అభివృద్ధి కార్యక్రమాల విషయానికి వస్తే కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేక విధానాలు అమలులో ఉంటాయి. ఈ కారణంగా సాధారణ గ్రామాల కంటే అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కొన్ని పరిమితులు ఉంటాయి. గిరిజనులు లేని గ్రామాల్లో ఈ పరిమితులు అవసరం లేకపోయినా కూడా చట్టపరంగా అవి అమలులో ఉండటం వల్ల అభివృద్ధి వేగం తగ్గిపోతుంది. దీనివల్ల గ్రామాల సామాజిక ఆర్థిక పురోగతి నెమ్మదిస్తుంది. అప్పటి పరిస్థితుల్లో సరైన సమాచారం లేకపోవడం లేదా పూర్తిస్థాయి సర్వేలు జరగకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. కాలక్రమేణా గ్రామాల జనాభా నిర్మాణం మారిపోయింది. ఈ పరిస్థితి గిరిజనేతర ప్రజల్లో అన్యాయం జరుగుతున్నదనే భావనను కలిగిస్తోంది. అందువల్ల గిరిజనులు లేని గ్రామాలను పునఃపరిశీలించడం చాలా అవసరం. ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే నిర్వహించి గ్రామాల వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయాలి. గ్రామాల్లో గిరిజన లేదా ఆదివాసీ జనాభా లేకపోతే లేదా చాలా తక్కువగా ఉంటే అలాంటి గ్రామాలను ఏజెన్సీ ప్రాంతాల జాబితా నుండి తొలగించి మైదాన ప్రాంతాలుగా ప్రకటించడం అవసరం. అలా చేస్తే అక్కడి ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయి. భూమి కొనుగోలు, విక్రయాల విషయంలో ఉన్న పరిమితులు తొలగిపోతాయి. అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా అమలు కావడానికి అవకాశం ఉంటుంది. అలాగే గ్రామాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా సులభతరం అవుతుంది. దీనివల్ల గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. అయితే ఈ ప్రక్రియలో గిరిజనుల హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదు. షెడ్యూల్డ్ తెగలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ఏజెన్సీ చట్టాలు కొనసాగించాలి. ఎందుకంటే ఆ చట్టాలు గిరిజనుల భూమిహక్కులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. గిరిజన సమాజం అభివృద్ధి కోసం ప్రత్యేక రక్షణలు చాలా అవసరం. కాబట్టి గిరిజనులు అధికంగా ఉన్నప్రాంతాల్లో ఆ రక్షణలు కొనసాగించాలి. కానీ గిరిజనులు లేని గ్రామాల్లో అదే విధమైన నియమాలు కొనసాగించడం అవసరం లేదని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. ఈ పరిస్థితి సమాజంలో అసమానతను పెంచే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలి. గ్రామాల పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే నిపుణుల కమిటీని ఏర్పాటుచేసి గ్రామాల స్థితిగతులను పరిశీలించాలి. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటే గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంలభిస్తుంది. సమానత్వం, న్యాయం అనే రాజ్యాంగ సూత్రాలు ప్రతి పౌరుడికి సమానంగా వర్తించాలి. ఒకవర్గం అభివృద్ధి కోసం తీసుకునే చర్యలు, మరొక వర్గంహక్కులను దెబ్బతీయకుండా ఉండటం అవసరం. అందువల్ల గిరిజనులులేని, అతి తక్కువ గిరిజనులున్న గ్రామాల పరిస్థితిని ప్రభుత్వం సమగ్రంగాపరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలి. సమాజంలో ప్రతివర్గం అభివృద్ధి చెందేలా, ఎవరికీ అన్యాయం జరగకుండా సమతుల్య విధానాలు అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. నిజమైన అభివృద్ధి అనేది ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి పౌరుడి హక్కులు రక్షించబడినప్పుడే నిజమైన అభివృద్ధిగా నిలుస్తుందని బుద్ధిజీవులు అభిప్రాయపడుతున్నారు.

06ATP27_06ATP27.qxd 26-03-2026 PM 10:20 Page 1



## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



శ్రీరామునికి విశేష పూజల దృశ్యం

**అమరాపురం మార్చి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని దక్షిణ గొల్ల హట్టి సమీపం నందు యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు యాదవ యువక సంఘం సభ్యులు గజ, శివరాజ్, మద్దన్న, రవి, భరత్, పూజారి మంజునాథ్ , పూజారి రాజప్ప, కుమార్, రవి బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పానకం మరియు పెసరబెల్లు ప్రసాదంగా పంచిపెట్టారు. అదేవిధంగా శ్రీరాముని చిత్రపటానికి గొల్ల హట్టిలోని యువకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## సీఎస్ఆర్ నిధులతో వెంకటాపురంలో తాగునీటి బోరు



బోరు వేస్తున్న దృశ్యం

**రామగిరి, మార్చి 26 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆర్డిటి సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా తాగునీటి బోరును గురువారం వేయించారు. ఈ సందర్భంగా పరిటాల రవీంధ్ర, ఫాదర్‌ఫెర్రర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి బోరును వేయించారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దడి ఎత్తకుండా గ్రామాలలో సీఎస్ఆర్ నిధులతో ఆర్డిటి సంస్థ తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. ఇక్కడ బోరుతోపాటు ట్యాంకును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి, ఆర్ఈ మధు, ఇంజినీర్ శ్రీదేవి, సీఓ కేశవరెడ్డి, సర్పంచు లలితమ్మ, సుబ్రమణ్యం, ముత్యాలు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆదాయం స్వల్పంగా పెరిగింది..

**వారం , దిన సంత ఆదాయం పెరిగింది**

**బస్టాండ్, సులభ కాంప్లెక్స్ ఆదాయం తగ్గింది**

**సర్పంచ్ రాధ ఆధ్వరంలో పంచాయతీ కి సర్కారీ**



వారి వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు మార్చి 26 ప్రభాతవార్త**

కొత్తచెరువు మేజర్ పంచాయితీ కి వచ్చే ఆదాయం గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం సర్కారీవారి వేలంపాటలో స్వల్పంగా పెరిగింది గురువారం కొత్తచెరువు మేజర్ పంచాయతీ కార్యాలయం నందు డిడిఓ సుధాకర్, సెక్రెటరీఅజయ్ సర్పంచ్ మొరెప్పగారి రాధ ఆధ్వర్యంలో వారపు సంత, దినసంత, బస్టాండ్, సులుభ కాంప్లెక్స్‌కి బహిరంగంగా సర్కారి వారి వేలం పాట నిర్వహించారు చాలానా కట్టిన మొత్తం 11మంది వేలం పాటల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారపు సంతకు గత సంవత్సరంలో ఏడులక్షల 17వేలరూపాయలు ఆదాయం ఉండగా, 2026-27 సంవత్సరానికి వేలంపాట నిర్వహించగా పది లక్షల ఐదు వేలు రూపాయలు వేలంపాటతో వెంకటేష్ దక్కించుకున్నారు, అలాగే దినసంత ఈ సంవత్సరం రెండు లక్షల 76,000 వేలంపాటలో చలపతి పాడి దక్కించుకున్నారు, గతంలో రెండు లక్షల అరవై మూడు వేలు పాడారు బస్టాండ్ కి మూడు లక్షల 55వేల వేలంపాటతో శ్రీరాములు దక్కించుకున్నారు గతంలో నాలుగు లక్షల 24వేలరూపాయలు పాడారు. అలాగే సులభకాంప్లెక్స్ గత సంవత్సరంలో 50వేల రూపాయలు వేలంపాటపాడగా ఈసంవత్సరం 20, 100రూపాయలతో రామన్నకుమారుడు వేలంపాటతో దక్కించుకున్నాడు వేలంపాటల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎం శంకర్ తమ సిబ్బందితో కలిసి వేలంపాట సజావుగా వేలం పాట నిర్వహించారు.

## ఉచిత చెకప్ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజన సదుపాయం

**కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, డాక్టర్లు,మండల బీజేపీ నాయకుడు వేణుగోపాల రావు**



**పరిగి మార్చి 26 (ప్రభాత వార్త ):**

పరిగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గురువారం 55మంది గర్భిణీ స్త్రీలు ఇతరులు 20మందికి దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత , హైకోర్టు అడ్వకేట్ మరియు బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల్ రావు భోజన వసతి కార్యక్రమాన్ని నిర్వహించారు. 2018 సంవత్సరం నుండి తన కూతురు దివ్య పేరున దివ్య ఎడుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి భోజనాలు కల్పించామని ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని అలాగే, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం మరియు వేణుగోపాల్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## వరసిద్ధివినాయక ఆలయ పునర్నిర్మాణానికి పలువురు విరాళాలు

**ధర్మవరంటౌన్ , మార్చి 26 ప్రభాతవార్త**



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

వట్టణంలోని యాదవవీ దిలో వెలసిన స్వయంభు వరసిద్ధి వినాయకఆలయ పునర్ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేస్తున్నారు. ఇందు లో భాగం గా గురువారం పట్టణానికి చెందిన కాచర్ల నటరాజ్, కాచర్ల సౌబాగ్య రూ.1,00,116 నగదు, అదేవిధంగా తేరువీదికి చెందిన అశోక్ కుమార్, ప్రతిభ దంపతులు రూ.25వేలు ఆలయ కమిటి సభ్యులకు విరాళాన్ని అందజేశారు.

## ఆర్డీటీకి ఎప్పటికీ ప్రభుత్వ సహకారం ఉంటుంది.. పరిటాల శ్రీరామ్

**పేద ప్రజలకు నిజమైన ఉగాది, శ్రీరామనవమి వచ్చింది**

**బత్తలపల్లిలో ఫాదర్ ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన శ్రీరామ్**

**ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం**



ఫాదర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న పరిటాల శ్రీరామ్

**బత్తలపల్లి, మార్చి 26 ప్రభాతవార్త**



ప్రధాని ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పరిటాల శ్రీరామ్

లక్షలాది మందికి సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన నేపథ్యంలో ఆయన బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను గురువారం సందర్శించారు. ఫాదర్ ఫెర్రర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రినారాలోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ గత ఐదున్నర దశాబ్ధాలుగా అందిస్తున్న సేవ కార్యక్రమాల వలన లక్షల మంది లబ్ధి పొందారన్నారు. అసలు ఆర్డీటీ సాయం పొందని కుటుంబం దాదాపుగా ఉండదన్నారు. కరోనా సమయంలో ఉన్నత వర్గాలు సైతం ఇక్కడ చికిత్సలు పొందారని గుర్తు చేశారు. అలాంటి సంస్థకు కష్టం వచ్చినప్పుడు ఇది ప్రజలకొచ్చిన కష్టంగా ప్రభుత్వం భావించిందన్నారు. మంత్రి నారా లోకేష్ మన ప్రాంత ప్రజలకన్నా ఎక్కువగా ఆర్డీటీతో బంధం పెంచుకున్నారన్నారు. ఆ సంస్థ సేవలకు ఎక్కడా ఆటంకాలు కల్గకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రినారాలోకేష్ ఢిల్లీస్థాయిలో అనేకసంప్రదింపులు జరిపారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు పరిస్థితిని వివరించి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయ్యేలా చేశారన్నారు. ఈ ప్రకటన తర్వాత ఇన్ని రోజులు ఆందోళన చెందిన పేదలకు నిజమైన ఉగాది, శ్రీరామనవమి పండుగలు వచ్చినట్టుగా భావిస్తున్నారన్నారు. ఆర్డీటీ సంస్థ అందించే సేవకు ఎల్లలు ఉండవని.. వాటికి అంతరాయం కూడా ఉండదన్నారు. ఆ సంస్థకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని.. అంతే కాకుండా ఆ సంస్థ చేసే కార్యక్రమాల్ని మరింత విస్తృతం చేసేలా ప్రోత్సహిస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## హెచ్.పి గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోండి

**తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన సిపిఐ నాయకులు**

**కనగానపల్లి మార్చి 26 ప్రభాతవార్త**



తహసిల్దార్ జీ.వి.ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

మండల కేంద్రము నందు ధర్మవరం పట్టణంలో నీ శ్రీలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ హెచ్ పీ గ్యాస్ సిలిండర్లను 15 రోజులు నుండి పంపిణీ చేయడం లేదని దీంతో వినియోగదారులు తెల్లవారుజామున సిలిండర్లు ఉంచి ఉదయం 11 గంటల వరకు వేచి చూసి గ్యాస్ వాహనం రాకపోవడంతో వారు వెను తిరిగి వెళుతున్నారు.ఇది 15 రోజులుగా ఇదే తంతు జరుగుతోందని చాలామంది కూలిపని వెళ్లేవారు దీనికోసం పడి కాపులు కాస్తున్నారని వెంటనే ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు గురువారం మండల కేంద్రంలోని తహసిల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తహసిల్దార్ జీ.వి. ప్రసాద్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 250 మంది గ్యాస్ సిలిండర్ లను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్నారు. ఈ 250 మంది లబ్ధిదారులకి గ్యాస్ పంపిణీ చేయడం లేదని దీంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే గ్యాస్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని వారు తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి యం. బాలరాజు బాలగొండ మల్లికార్జున రైతు సంఘం నాయకులు బెల్లం మహదేవ్, లింగన్న, వడ్ల గోవిందు, పసల నాగరాజు, అది నారాయణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్ష ప్రాముఖ్యతపై అవగాహన



మట్టి పరీక్షల ప్రాముఖ్యతపై వివరిస్తున్న ఏవో వెంకట బ్రహ్మం

**రొళ్ల మార్చి 26 (ప్రభాతవార్త):**

స్థానిక రైతు సేవ కేంద్రం కార్యాలయంలో గురువారం మండలవ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది మండలంలోని రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాలకు పరిధిలో ఉన్న గ్రామాల రైతుల నుండి మొత్తం 862 మట్టి నమూనాలు సేకరించడం జరిగింది. సేకరించిన నమూనాలను మట్టి పరీక్షల నిమిత్తం సాయిల్ టెస్టింగ్ అనాలసిస్ ల్యాబ్, కర్నూల్ కు పంపించడం జరుగుతుందని, మట్టి పరీక్షల ఫలితాలు అందిన తర్వాత, సంబంధిత రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేయబడతాయని తెలిపారు. ఈ కార్డుల ద్వారా రైతులు తమ భూమి పోషక స్థితిని సులభంగా అర్థం చేసుకొని, ముఖ్యంగా ఎన్‌పీకే (నత్రజని, ఫాస్పరస్, పొటాష్) వంటి స్థూల పోషకాల వినియోగాన్ని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించవచ్చు. ఈ విధంగా మట్టి పరీక్షల ఆధారంగా వ్యవసాయం చేయడం వల్ల ఎరువుల వినియోగం సమతుల్యం అవడంతో పాటు, ఖర్చులు తగ్గి పంటల దిగుబడి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## గుత్తిలో మూడు దుకాణాల్లో చోరీ

**గుత్తి, మార్చి 26 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో బుధవారం రాత్రి గుర్తుతెలియని అగంతకులు వరుస చోరీలకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ జనరల్ స్టోర్, లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్, గంగా గౌరి ట్రేడర్స్ దుకాణాల్లో షట్టర్లకు ఉన్న తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డారు. ఈ సంఘటనల్లో మూడు సోమ్ పాపిడి స్వీటు బాక్సులు, 2 వేల రూపాయల నగదు, నీటి ఫిల్టర్ పరికరాలను అపహరించారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలిని సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బుగ్గసంగమేశ్వరస్వామి ఆలయం హుండీ ఆదాయం రూ.77 వేలు

**గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త**



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బుగ్గసంగమేశ్వరస్వామి దేవాలయం హుండీని గురువారం లెక్కించారు. మూడు నెలలకు సంబంధించి హుండీ ఆదాయం 77 వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య తెలిపారు. దేవాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు ఇన్‌స్పెక్టర్ రాణి పర్యవేక్షణలో ఆలయ పాలకమండలి చైర్మన్, సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన బియ్యం వేలాన్ని కల్లూరు గంగమ్మ అనే మహిళ కిలో 17 రూపాయల ప్రకారం దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈశ్వరయ్య, సభ్యులు లాలిరెడ్డి, అరుణ, గంగమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కూటమి జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు ఓ వరం

**-బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో గోరంట్లలో సంబరాలు**

**-ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**గోరంట్ల, మార్చి 26 ప్రభాతవార్త**



పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

నిరుద్యోగుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేవిధంగా ఉగాదినాడు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడాన్ని అభినందిస్తూ గోరంట్ల పట్టణంలో గురువారం కృతజ్ఞత అభినందన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల హరీష్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు ఎస్.సునీల్‌రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బిల్లు కుల్లాయప్ప సూచనల మేరకు కూటమి ప్రభుత్వం ఉగాది రోజున నిరుద్యోగ యువత యొక్క భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని ఎన్‌డిఏ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను స్వాగతిస్తూ అందుకు కృతజ్ఞతగా గురువారం గోరంట్ల బస్టాండ్‌లో భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్ అధ్యక్షతన భారత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నిడిమామిడిప్ప, బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మేదర శ్రీనివాసులు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, సొసైటీ డైరెక్టర్ పూల గంగాధర్, నబిరసూల్, షబ్బీర్, భజంత్రీ శంకర, జెకె జగన్, లక్ష్మినరసప్ప, అశ్వర్థ, కాటేపల్లి నరేష్, గుంటిపల్లి చంద్ర, వెంకటేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, జనసేన వీర మహిళ కావేరి, ఉత్తప్ప, భారతీయ జనతా పార్టీ నాయకులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

**గుత్తి, మార్చి 26 ప్రభాతవార్త**



రైల్వే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

గుత్తి జిఆర్‌పి పరిధిలోని తురకపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ఉద్యోగి రమేష్ (25) గురువారం తెల్లవారుజామున రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణంలోని సాయి బాబా థియేటర్ సమీపంలో నివాసముంటున్న ఇతడు రైల్వేస్టేషన్‌లో పాయింట్స్ మెన్‌గా విధులు నిర్వహించేవాడు. ఈ ఈ నేపథ్యంలో నాందేడ్ నుండి బెంగళూరుకు వెళ్లే రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదన్నారు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నీటి సరఫరా పనులకు రూ.421.11లక్షల మంజూరు

**ధర్మవరంటౌన్ , మార్చి 26 ప్రభాతవార్త**



బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు

ధర్మవరం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ తాగునీటి సరఫరా పనులకు 421.11లక్షలు మంజూరైనట్టు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్యాదవ్ కృషిచేస్తున్నారన్నారు. బత్తలపల్లిమండలం కాటంకుంట గ్రామానికి రూ.7.08 లక్షలు, పత్యాపురంకు రూ.8.40లక్షలు, ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు. పరిసర 17 హాబిటేషన్లకు 274.74లక్షలు, తిమ్మనాయనపాలెం గ్రామానికి రూ.46.14లక్షలు, బీమరాయునిపేటకు రూ.34.05 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలన్నదే మంత్రిద్యేయమన్నారు.గతంలో ఉన్న నీటి కొరత సమస్యలను గుర్తించి, వాటికి శాశ్విత పరిష్కారాలు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

## శ్రీలక్ష్మీవిద్యానికేతన్ లో శ్రీరామ నవమి వేడుకలు

**రొళ్ల మార్చి26(ప్రభాతవార్త)**



శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించిన దృశ్యం

మండల కేంద్రములోని శ్రీలక్ష్మీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తుగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు పట్టాభిరాముడి చిత్రపటానికి విశేష పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీరాముని భక్తి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం పాల్గొన్నారు.

## కర్నాటక నుంచి వచ్చే అక్రమ మద్యంపై పటిష్ట నిఘా కొనసాగించండి

**-సమీక్షలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య**

**ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త**



సమీక్ష నిర్వహిస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

కర్నాటక రాష్ట్రం నుండి వచ్చే అక్రమ మద్యంపై పటిష్ట నిఘా ఉంచి రవాణాను అరికట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ఆదేశించా రు. గురువారం ఆయన ఉరవకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామమోహన్‌రెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులతో స్టేషన్ పరిధిలో నమోదైన ఎక్సైజ్ కేసులు, రాబడిపై సమీక్ష నిర్వహించారు. కర్నాటక ప్రాంతం నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ కేసులో ప్రభుత్వానికి జప్తు కాబడిన టాటా సుమో విక్రయానికి బహిరంగ వేలం నిర్వహించగా వాహనంను వేలం పాడటానికి ఎవరూ ఆసక్తి చూపలేదు. అనంతరం విడపనకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, బీఎంపీపీ ఇన్‌స్పెక్టర్ హసీనాబాను, చెక్‌పోస్టు అధికారి వీరాస్వామి, ఎస్ఐ పోతులయ్య పాల్గొన్నారు.

## తుంపర్తి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి...!

**ధర్మవరం రూరల్ మార్చి 26 ప్రభాతవార్త**



సమస్యలపై రెవెన్యూ అధికారులకు తెలుపుతున్న దృశ్యం

ధర్మవరం పట్టణంలోని తుంపర్తి కాలనీ ప్రజలకు మోలిక వసతులు కల్పించాలని ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి ,ఎమ్మార్వో సురేష్ బాబుకి వినతి పత్రాన్ని స్థానికులు, రేవలేషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు అందజేశారు. గురువారం పోతులనాగేపల్లి రెవిన్యూ పొలంలో నిర్మాణం చేసిన జగనన్న కాలనీ ప్రజా సమస్యలను ఆర్టీవో, తహసిల్దారులు పరిశీలించారు. అనంతరం ఆర్.ఎస్.పి పార్టీ రాష్ట్రనాయకుడు మంజులనరేంద్ర అధికారులకు సమస్యలు వివరిస్తూ... పట్టణానికి సమీపంలోని తుంపర్తి కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ప్రాథమిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిరుపేదలకు నివాస సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కాలనీలో ప్రస్తుతం సుమారు 1300 వందల కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. అయితే ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ కనీస మోలిక వసతులు కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడతా మన్నారు. ప్రధానంగా ప్రాథమిక పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ రేషన్ షాపులు, తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్డీవో, ఎమ్మార్వోని కోరడం జరిగిందన్నారు. స్పందించిన అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,బాబు నాయక్, రంగస్వామి, సురేష్,ఓం నాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం వెన్నంటే వడ్డెర్లు

**జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమప్ప..**

**పెనుకొండ మార్చి 26 ప్రభాతవార్త**




జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమయ్య


తెలుగుదేశం పార్టీ ఎన్నంటే వడ్డెరలు ఉంటారని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమయ్య గురువారం ఓ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు వడ్డెర సోదరల సామజిక, ఆర్థిక స్థితి గతులను పెంచడానికి వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజ్‌లు కేటాయిస్తూ ఏపీ కేబినెట్ ఆమోదం తెలపడం ఎంతో సంతోషదాయకం అని,ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో వడ్డెర సోదరులకు మైనింగ్ లీజులు కేటాఇస్తాం అని యువగలం పాదయాత్ర లో ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చడం ఎంతో సంతోషంగా ఉంది. అలాగే వడ్డెర్లను గుర్తించిన ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే అదే తెలుగుదేశం అని తెలుపుతున్నాను,వడ్డెర్ల సంప్రదాయం కష్టపడి జీవించే వర్గం,అలాంటి వర్గాన్ని గుర్తించి కాబినెట్ మీటింగ్ లో ప్రత్యేకంగా మా కోసం మైనింగ్ రంగం లో మాకు ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచన మా ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతుంది.ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్కళ్యాణ్‌కి యువనేత, ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కి, బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకి, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంయస్ రాజుకి, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలందరికి మా వడ్డెర సామజిక వర్గం తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

## ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో ద్విచక్రవాహనం చోరీ

**-భార్య ప్రసవానికై ఆసుపత్రికి వచ్చిన భర్త ద్విచక్రవాహనం ఎత్తుకెళ్లిన దొంగలు**



బాధితుడు ఖాదర్‌బాషా



చోరీకు గురైన స్ప్లెండర్ ద్విచక్రవాహనం

**ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుప త్రిలో బొమ్మనహాల్ మండలం తారకా పురం గ్రామానికి చెందిన ఖాదర్‌బాషా హీరో స్ప్లెండర్ ద్విచక్ర వాహనం చోరీకు గురైంది. ఈనెల 23వ తేదీన ఖాదర్‌బాషా తన భార్య ఫరీదాను ప్రవసం నిమిత్తం ఆసుపత్రిలో చేర్చగా ఆమెకు ప్రసవం కావడంతో అక్కడే ఉండి మూడు రోజులుగా సపర్యలు చేస్తున్నాడు. తన ద్విచక్రవాహనాన్ని ఆసుపత్రి ఆవరణంలో నిలిపి ఉంచగా గురువారం నుండి కనబడకపోవడంతో అంతటా గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఆసుపత్రిలో ఐదారుగురు వాచ్‌మెన్లు ఉండగా ద్విచ క్రవాహనం ఎలా అపహరణకు గురైందో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కూడా ఒక ద్విచక్రవాహనం ఇక్కడ అపహరణకు గురైనట్లు తెలుస్తోంది.

09ATP27_09ATP27.qxd 26-03-2026 PM 10:20 Page 1



## శ్రీరామనవమికి ముస్తాబవుతున్న రామాలయాలు

### నేడు వివిధ దేవాలయాల్లో కళ్యాణమహోత్సవాలు

బత్తలపల్లి, మార్చి 26 ప్రభాతవార్త



పొట్లమర్రిలో విశేష పూజలందుకుంటున్న సీతారామలక్ష్మణలు

శ్రీరామనవమి పండుగను పురష్కరించుకుని మండలంలోని రామాలయాలు ముస్తాబవుతున్నాయి.. దేవాలయాలను వివిధ లైటింగ్లతోనూ, డెకరేషన్లతోనూ ఆలంకరిస్తున్నారు. దీంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. అదేవిధంగా మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన సంఘమేశ్వర క్షేత్రంలోనూ, పోట్లమర్రి, బత్తలపల్లి, లింగారెడ్డిపల్లి, గుమ్మల్లకుంట, రాఘవంపల్లి, ముష్టూరు. సంగాల, అప్పరాచెరువు. తంబాపురం, జలాలపురం, నెత్తివారంపల్లి, వేల్పుమడుగు, గంటాపురం, నల్లబోయనపల్లి, కాటమకుంట, కట్టకిందపల్లి. డి.చెర్లోపల్లి తదితర గ్రామాలలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో గంటాపురం, లింగారెడ్డిపల్లి, గుమ్మల్లకుంట. నెత్తివారంపల్లి, కాటమకుంట గ్రామాలలో కళ్యాణమహోత్సవాలను రథం ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆయా గ్రామల పెద్దలు కోరుతున్నారు..

## ఎరాడికేరాలో ఉత్తమ జాతి లేగ దూడల ప్రదర్శన



కార్యక్రమంలో మాట్లాడుతున్న పశువైద్యాధికారి

బ్రహ్మసముద్రం మార్చి 26 ప్రభాతవార్త



లేగ దూడల ప్రదర్శన దృశ్యం

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని ఏరడికేర గ్రామము న్నదు గురువారం పశువైద్యాధికారి డాక్టర్ నాగభాబు ఆధ్వర్యంలో గ్రామంలో ఉత్తమ జాతి లేగ దూడల ర్యాలీ నిర్వహించడం జరిగింది 14/202425 యొక్క సంగ్రహావలోకనం సమర్పించారు ఈ దూడల ర్యాలీలో 39మంది రైతులకు చెందిన 45 ఉత్తమ కృత్రిమ గర్భధారణ (ఎఐ) దూడలను ప్రదర్శించారు. ఈ సమావేశానికి డాక్టర్ వెంకటే ష్ .ఈఓ డియల్ డిప, అనంతపురం అధ్యక్షత నిర్వహించి, సెక్స్ సోర్టెడ్ సెమిన్ యుటిలైజేషన్ (యస్ యస్ యస్ ) మరియు దూడల పెంపకం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా డి యల్ డి ఏ కార్యనిర్వహణాధికారి డా.జి.వెంకటేష్, శెట్టూర్ విహెచ్ఎడి డాక్టట్ నాగలింగేశ్వర్ రెడ్డి. బ్రహ్మసముద్రం వియస్ డాక్టర్ నాగభాబు కుందుర్పి వియస్ డాక్టర్ ప్రసాద్ సర్పంచ్జ్ యల్ల ప్ప మరియు ఏహెచ్ఏలు భానుప్రియ ఈశ్వర్. ప్రియాంక మరెక్క. అయితా రప్ప ,లింగన గౌడ్ గోపాలమిత్రలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా చేయడంలో ఏ.హెచ్.ఏ.లు గోపాలమిత్రులు సహకరించారు.

## కష్టాల్లో ఉన్నవారికి.. బద్దే నాయక్ భరోసా

### - పక్షవాతంతో బాధపడుతున్న రైతుకు ఆర్థిక సహాయం అందజేసిన బద్దే నాయక్

కంబదూరు, మార్చి 26, ప్రభాత వార్త



రైతుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టీచర్ బద్దే నాయక్

కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ సామాజిక సేవా దృక్పథంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీచర్ బద్దేనాయక్ భరోసా కల్పిస్తున్నారు. కంబదూరు మండలం, వై.సి పల్లి ఎగువపల్లి గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న రైతు చెంద్రాయుడు కుటుంబానికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ టీచర్ బద్దే నాయక్ గురువారం రూ .20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పదేళ్ల క్రితం జరిగిన ఒక రోడ్డు ప్రమాదం చెంద్రాయుడు జీవితాన్ని తలకిందులు చేసింది. ఆ ప్రమాదం తెచ్చిన పక్షవాతం వల్ల ఒకప్పుడు పొలంలో కష్టపడి పనిచేసిన రైతు, నేడు మంచానికే పరిమితమయ్యాడు. భార్య గౌతమి కూలి పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా వృద్ధాప్యంలో ఉన్న తండ్రి చెన్నప్ప తన కొడుకును కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఇటీవల తల్లి సరోజమ్మ కూడా మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈహృదయ విదారక గాథ గ్రామ యువత బద్దే నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలిసిన వెంటనే ఆ పేద కుటుంబం వైద్య ఖర్చుల కోసం గ్రామస్తులతో కలిసి తక్షణమే ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బద్దే నాయక్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవా అని అన్నారు. డా బిఆర్ అంబేద్కర్, మదర్ థెరిస్సా, ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ విన్సెంట్ ఫెర్రర్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామస్తులు మాట్లాడుతూ బద్దే నాయక్ సేవా భావాన్ని కొనియాడారు. ఆపదలో ఉన్న పేదలకు ఆపద్బాంధవుడిలా తన వంతు సాయన్ని అందిస్తున్నారన్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బద్దే నాయక్, ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, రాము,వేణుగోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరాపురం గ్రామంలో బీటి రోడ్ పనులు ప్రారంభం

అమరాపురం మార్చి 26 ప్రభాతవార్త



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వీరాపురం గ్రామం నందు వీటి రోడ్డు నిర్మాణమునకు పూజ కార్యక్రమం గురువారం మండల స్థాయి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్ దాదా పీర్, మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో చాలా అధ్వానంగా రోడ్డును తయారుచేసి ఆ రోడ్డులో కనీసం ప్రజలు నడవాలంటే కష్టంగా మారిందనికూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిల సహకారంతో రోడ్డు పనులు ప్రారంభమైనట్లు వారు తెలిపారు. పూజా కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామస్తులు కూటమి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, టి ఎన్ టి యు సి కార్యదర్శి మంజన్న, డీలర్ రమేష్ రఘు యాదవ్ వీరాపురం రఘు,మాళప్ప, సిద్దేశ్వర,శివన్న వీరాపురం కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్లు నిర్మించుకునేలా చూడండి

బత్తలపల్లి, మార్చి 26 ప్రభాతవార్త



హౌసింగ్ ఏఈ, ఐకేపీ ఏపీఎంతో మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ

గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు తీసుకుని, ఇంటి నిర్మాణాలు పూర్తి చేయని లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణమ్మ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో ఆమె హౌసింగ్ ఏఈ విశ్వనాథ్ తో కలిసి పర్యటించారు. లబ్ధిదారులతో నేరుగా ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు పొందిన వారు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఒకవేళ మీరు ఇళ్లు నిర్మించుకోకుంటే రద్దు ఆవుతుందన్నారు. ఆ తరువాత మీకు ఇళ్లు మంజూరు కాదన్నారు. అదేవిధంగా హౌసింగ్ ఏఈ విశ్వనాథ్‌న్న ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు లబ్దిదారులతో మాట్లాడి వారు ఇళ్లు నిర్మించుకునేలా చూడాల్సిన బాధ్యత ఉంది కదా అని ప్రశ్నించారు. వారికి అవగాహన కల్పించారా? అంటూ నిలదీశారు. మండల కేంద్రంలోనే ఇన్ని ఇళ్లు పెండింగ్లో ఉన్నాయి అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత ఐకేపీ కార్యాలయంకు చేరుకుని మహిళా సంఘాల తరపున బ్యాంకుల్లో హౌసింగ్ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఐకేపీ ఏపీఎం హరిప్రసాద్కు సూచించారు. లబ్దిదారులకు రుణాలు ఇస్తేనైనా ఇళ్లు కట్టుకునేందుకు ముందుకు వస్తారని సూచించారు.

## మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.. ఎస్ఎఫ్ఐ

రాయదుర్గం టౌన్ మార్చి 26, (ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధితోపాటు పౌష్టిత ఆహారంతో మేధాశక్తి ఏం పొందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పథకాన్ని విమర్శించడం గరికపాటి నరసింహారావు విమర్శించడం సిగ్గుచేటని యా ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బంగి శివ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గర్వమున కళ్ళు గానక తిరుగువాడు గోతిలో పడుట తథ్యము గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తామన్నారు. వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని మండిపడ్డారు. ప్రవచనాల పేరుతో పిల్లలక వచ్చినట్లు మాట్లాడటం అమ చదువు మిథ నీ ప్రవచనాలు అనడం విడ్డూరమన్నారు.

## పడమటివీరన్నకు భారీగా తరలిన పన్నారపు బండ్లు



ఎద్దుల బండిని ముస్తాబు చేసుకుని పడమటి వీరన్నకు తరలివెలుతున్న దృశ్యం

బత్తలపల్లి, మార్చ్ 26 ప్రభాతవార్త


మూగజీవాల పట్ల కరుణచూపే ఆరాధ్యదైవం పరమటివీరన్నకు శ్రీరామనవమి పండుగను పురష్కరించుకొని గురువారం మండలం నుంచి భారీగా పశువులు, పన్నారపు బండ్లు తరలివెళ్లాయి. తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామ సమీపంలో వెలసిన పరమటివీరన్నకు మొక్కుకుంటే పశువులకు కీడు జరగదన్నది ప్రజల. విశ్వాసం. దీనిని పాటించే రైతులు తమ ఆవులు, గేదేలు ప్రసవించిన మొదటి రోజున పాలను ఆయనకు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. గ్రామాలలో పోట్లాటలు, దొంగతనాలు జరిగినప్పుడు ఆయన చెంత ప్రమాణం చేయిస్తే నిజాలు బహిర్గతమవుతాయన్నది నగ్నసత్యం మండలం నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి పరమటివీరన్నకు కేవలం పురుషులు మాత్రమే వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలు గతంలో అక్కడి ప్రసాదాన్ని ముట్టుకోకపోవడం ఆయన మహత్తుగా ప్రజలు అభివర్ణిస్తారు. అయితే ప్రస్తుత తరుణంలో మహిళలు పరమటివీరన్నకు వెళుతుండడం విశేషం. శ్రీరామనవమి పండుగ ముందు రోజు పరమటి వీరన్నకు మండలం నుంచేకాక ముదిగుబ్బ తాడిమర్రి, ధర్మవరం, అనంతపురం మండలాల నుంచి అధికంగా రైతులు పన్నారపు బండ్లు, పశువులు. ట్రాక్టర్లను అందంగా అలంకరించుకొని మరికొందరు వాహనాలలో తరలివెళ్లిన భక్తులు ఆయనకు ప్రదక్షిణలు చేయడం పరిపాటిగా మారింది. ప్రతి ఇంటి నుంచి పిడికెడు తీసుకువెళ్లే బియ్యం, బేడలు, బెల్లం భక్తులు సమర్పించుకుంటారు.

## ఏఐపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన పాస్టర్ కిరణ్ కుమార్..

రాయదుర్గం టౌన్, మార్చి 26,( ప్రభాతవార్త):

ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. రాయదుర్గం పట్టణానికి చెందిన కిరణ్ కుమార్ ను ఎంపిక కావడంపై పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను సేవా దృక్పథంతో, దైవ సన్నిధిలో దైవ చిత్తానుసారంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ , నేషనల్ అడ్వైజరీ బోర్డు సభ్యులు డా. వై.ఎస్. థామస్ రెడ్డి, తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## మన ఊరు మన జెండా కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కంబదూరు ,మార్చి 26, ప్రభాతవార్త

మండల కేంద్రం మల్లేశ్వరస్వామి ఆలయప్రాంగణంలో గురువారం బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని మండల కన్వీనర్ కావేటిరాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాల బండ్ల ఆంజినేయులు, జిల్లాఉపాధ్యక్షులు ముప్పూరిదేవరాజు హాజరయ్యారు. పలువురు మాట్లాడుతూ ప్రతి పల్లెలో భాజపా జెండా ఎగరవేసి కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో ఏర్పాటవుతున్న సీసీ రోడ్లు ,డ్రైనేజీ , ఎల్ఈడి లైట్లు తదితర అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. 12 గ్రామ పంచాయతీల్లో కిసాన్ మోర్చా గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దామోదర్, ప్రధాన కార్యదర్శి డివి. సురేంద్ర నాథ్, కార్యదర్శి తలారి కిష్టప్ప, మండల బీజేపీ ఉపాధ్యక్షులు మారెన్న, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బీజేపీనాయకులు గంగాధర, మండల కార్యదర్శి తిమ్మారెడ్డి, తిమ్మయ్య, తదితరనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -వైఎస్సార్ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మేకల సిద్దప్ప డిమాండ్

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న రైతు సురేష్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మేకల సిద్దప్ప

వ్యవసాయం కోసం చేసిన అప్పులు అధికమైన తీవ్రమైన మనోవేదనతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన బోయ సురేష్ కుటుంబానిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వైఎస్సార్ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, మోపిడి గ్రామ సర్పంచ్ మేకల సిద్దప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సురేష్ మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిద్దప్ప మాట్లాడుతూ సురేష్ తన రెండు ఎకరాల సొంత భూమితోపాటు మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకొని పంటలు సాగుచేస్తే పంటలు చేతికందక పెట్టుబడులు కూడా తిరిగిరాక ప్రైవేటు వ్యక్తులు, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు దాదాపు 12 లక్షల రూపాయలు పేరుకుపోయాయన్నారు. దీంతో అప్పులు తీర్చే మార్గంలేక తీవ్ర మనోవేదనతో జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నముష్టూరు సర్పంచ్ రామాంజినేయులు, రైతు విభాగం నాయకులు మాసినేని సుబ్రమణ్యం, చిన్నముష్టూరు బోయ చిన్నమల్లప్ప, ఈడిగ బాబు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై విద్యార్థులకు అవగాహన

### -జాగ్రత్తలు వివరించిన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ





విద్యార్థులనుద్దేశించి మట్లాడుతున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ

ఉరవకొండ, మార్చి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ ఎండలో తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉంటారన్నారు. వేసవి ఎండలు మండిపోతుండగా వడగాల్పులు వీస్తున్నాయని ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భవతులు, పంట పొలాల్లో పనిచేసుకునే రైతులు, వ్యవసాయ కూలీలు తప్పక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బయటికి వెళ్లాల్సి వస్తే ఉదయం 10 గంటలలోపే తమ పనులను ముగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలకు రుమాలు, గొడుగులు, టోపీలు ధరించాలని, అరగంటకు ఒకసారి నీరు తాగాలన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం, తల తిరగడం, తీవ్రమైన తలనొప్పి, చెమట పట్టకపోవడం, వాంతులు కావడం లాంటివి వడదెబ్బ లక్షణాలని, వడదెబ్బ తీవ్రమైతే స్పృహ కోల్పోవడం జరుగుతుందన్నారు. అలాంటి లక్షణాలు గుర్తించినట్లయితే వెంటనే పీహెచ్‌సీను సందర్శించి డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఎండలో పనిచేసుకునే వారు తమవద్ద తప్పక ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఉంచుకొని నీరసంగా అనిపిస్తే తాగాలన్నారు. వడదెబ్బపట్ల నిర్లక్ష్యం వహిస్తే అది ప్రాణాంతకం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు లలిత, గోపాలకృష్ణ, భాస్కర్, ప్రవీణ్, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఏఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్తలు లాల్‌బీ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మృతితో నష్టపోయిన కాపరి



చిగురు జొన్న పైరుతుని మృతి చెందిన గొర్రెలు

డి.హిరేహాళ్ మార్చి 26 ప్రభాతవార్త

చిగురు జొన్న పైరు తిని 15 గొర్రెల మృతి చెందడంతో గొర్రెల కాపరికి నష్టం వాటిల్లిందని బాధిత కాపరి లబోదిబో మన్నారు. గురువారం సాయంకాలం డి.హిరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వసకోట మల్లయ్య అనే గొర్రెల కాపరికి సంబంధించిన దాదాపు 15 గొర్రెలు చిగురు జొన్నపైరు తిని మృతి చెందిట్లు గ్రామస్తులు చెప్పారు. మరికొన్ని గొర్రెల పరిస్థితి విషమంగా ఉన్నట్టు బాధిత రైతు వాపోయారు.

## సిపిఎం ఆధ్వర్యంలో... ఉపాధి కూలీలతో గ్రామ కమిటీలు

గోరంట్ల, మార్చి 26 ప్రభాతవార్త



కమిటీలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

సిపిఎం పార్టీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల మండలం మల్లపల్లి గ్రామ పంచాయతీ మోటరుపల్లి గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహిళ నాయకురాలు స్వర్ణలత, శాఖ కార్యదర్శి కమల్‌బాష, గోరంట్ల శాఖ కమిటీ నాయకులు ముత్యాలప్ప, నంజుడప్పలు కలసి నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శిగా గురుమూర్తి, అధ్యక్షులుగా శాంతమ్మ, కోశాధికారిగా వెంకటలక్ష్మిని నియమించారు. అయితే గోరంట్ల మండలం పరిదిలో ఉన్న అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి పట్టణ ఉపాధ్యక్షుడిగా నవీన్‌కుమార్



నవీన్‌కుమార్

గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి పట్టణ ఉపాధ్యక్షుడిగా నవీన్‌కుమార్ 3వ సారి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## సీపీఐ పట్టణ కార్యదర్శిగా ఎస్ఎండి గౌస్

గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త



సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎంపికైన ఎస్ఎండి గౌస్

సీపీఐ పట్టణ కార్యదర్శిగా ఎస్ఎండి గౌస్, సహాయ కార్యదర్శులుగా వెంకట్‌నాయక్, మురళీకృష్ణలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్మాణ మహాసభ నిర్వహించారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, నాయకులు గోవిందు, వీరభద్రస్వామి హాజరయ్యారు. రామన్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుత్తి, మార్చి 26 ప్రభాతవార్త



ప్రమాదంలో వ్యక్తి మరణించిన దృశ్యం

పట్టణ శివారు ప్రాంతంలోని కొత్తపేట గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. నిలిపి ఉన్న టిప్పర్‌ను వెనక నుండి ఐచర్ వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో హబ్జిత్ (23) అనే వ్యక్తి మరణించగా, డ్రైవర్ అక్షయ్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

పెనుకొండ మార్చి 26 ప్రభాతవార్త



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

పెనుకొండ లో బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ కోసం16 3 26వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వగా 26326వ తేదీవరకు ఎవరు పోటిగా నామినేషన్లు వేయకపోవడంతో నామినేషన్ల వేసిన వారిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామని, బార్ అసోసియేషన్20262027 సంవత్సరం వరకు కొనసాగుతుందని తెలిపారు. పోటీ లేకపోవడంతో బార్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించిన న్యాయవాది డి.నాగరాజు మరియు అసిస్టెంట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించిన ఎన్.విశివశర్మలు ఒకప్రకటనలో తెలిపారు. నూతన బార్‌అసోసియేషన్ కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా వి.శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్‌గా జి.లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా కె.అశ్వర్థనారాయణ, జాయింట్ సెక్రటరీగా ఏ.నారాయణ, ట్రెజరర్‌గా,కే. హరీష్, లైబ్రరీ సెక్రటరీగా బి. బాలాజీ, స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ సెక్రటరీగా వి.జావిద్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎల్ .విక్రాంత్‌నాయక్, మెంబర్స్‌గా ఆర్ నాగిరెడ్డి, బి.లీలారాణి, ఎంరవి, పిసోమశేఖర్, ఎన్నికైనట్లు ప్రకటించమని తెలిపారు, నూతనంగా ఏర్పడిన బార్‌అసోసియేషన్ కార్యవర్గానికి మిత్రులు సాటి న్యాయవాదులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యన అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు.

## రొళ్లలో చలివేంద్రం ఏర్పాటు

రొళ్ల మార్చి 26 (ప్రభాత వార్త)



చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్సై

స్థానిక బస్టాండ్ ఆవరణంలో యువకులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రన్నీ స్థానిక ఎస్ఐ గౌతమి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వేసవి కాలంలో మండల కేంద్రానికి వివిధ పనులు నిమిత్తం అనేక మంది వస్తుంటారని వారి అవసరాల నిమిత్తం నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని, యువకులు సేవ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంజారప్ప, మహాదేవప్ప, హరి, యువత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి ఎంపీ బి.కే పార్థసారథిని ఆహ్వానించిన బిసివి బృందం

పెనుకొండ మార్చి 26 ప్రభాతవార్త

పెనుకొండలో ఏప్రిల్14న బహుజన చైతన్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఎంపీ బీకే పార్థసారథినీ బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తన బృందంతో కలిసి ఆహ్వానించారు. గురువారం పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయం లో ఎంపీ బీకే పార్థసారథి నీ బహుజన చైతన్య వేదిక బృందం కలిసి అంబేద్కర్ జయంతి నిర్వహణగురించి చర్చించారు. ఈసందర్భంగా ఎంపీబీకే పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికోసం పనిచేసిందని తెలిపారు. పూలే,అంబేద్కర్ విధానాలను తెలుగుదేశం పార్టీ అనుసరిస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలను చైతన్య పరుస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం పాటుపడే వారికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో తప్పకపాల్గొంటానని ఈకార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఎంపీ బీకే పార్థసారథి అల్లుడు శశిభూషన్ ను బిసివి బృందంకలిసి అంబేద్కర్‌జయంతికార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రవికుమార్, బీసీవి బృందం పాల్గొన్నారు.



ఎంపీ బీకే పార్థసారథి నీ ఆహ్వానిస్తున్న బి సి వి బృందం

